
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 6,జులై 2024 | 16 పేజీలు

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



16లో..



## ఆరు మాసాలుగా

# అందని వేతనాలు

2 లో..

**వేతనాల మంజూరుకు డిమాండ్**

**అంతంత మాత్రంగానే అభివృద్ధి పనులు**

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సమస్యలతో నిండి ఉండటంతో వేతనాలు చెల్లింపు జాప్యం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు గత ప్రభుత్వంలో ఆలస్యంగా ఉద్యోగుల ఖాతాల్లో జమ అయ్యేవి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వేతనాల చెల్లింపు కొంత మేరకు గాడిలో పడింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వేతనాలను వేతనాల చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం కొంత మేరకు సఫలీకృతమైంది. ప్రజా ప్రతినిధుల వేతనాల చెల్లింపులో మాత్రం జాప్యం జరుగుతుంది. ఆరు మాసాలుగా తాజా మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్‌ల వేతనాలు చెల్లించడం ఏలదు. బకాయి పడ్డాయి.



2 లో..

## యాదగిరిగుట్టపై

# అపచారం

**లక్ష్మీనరసింహా సన్నిధిలో మద్యం మహమ్మారి**

**కొండపై కలకలం సృష్టించిన మద్యంబాటిళ్లు**

**బాత్రూమ్‌లో తాగిన బాటిళ్లు ప్రత్యక్షం**

**అక్కడే వదిలివేసి వెళ్లిన మందుబాబులు**

**భక్తుల వద్ద చేతివాటం చూపుతూ పట్టుబడ్డ కాంట్రాక్టర్**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రంలో మద్యంబాటిళ్లు కలకలం సృష్టించాయి. యాదాద్రి లక్ష్మినరసింహాస్వామి సన్నిదిలో సాక్షాత్తు తాగుబోతులు తాగి మద్యంతాగి అక్కడే బాటిళ్లు వదిలివేశారు. కొండపై జరిగిన ఈ సంఘటన దవానంలా వ్యాపించడంతో అధికారులు కళ్లు తెరిచి వాటిని అక్కడి నుంచి తొలగించారు. శుక్రవారం యాదాద్రి యాదగిరిగుట్టపై మద్యం తాగిన బాటిళ్లను బాత్రూమ్‌లో లభ్యం కావడంతో అక్కడే ఉన్న భక్తులు ఇలాంటి పుణ్యక్షేత్రంలో మద్యం మహామ్మారి ఏంటని చర్చించుకున్నారు.



2 లో..

## గంపగుత్తగా సాగుతున్న

# విద్యాబోధన

**గందరగోళానికి గురవుతున్న తల్లిదండ్రులు**

**బదిలీల బాధలు .. విద్యార్థులకు పాట్లు**

**గాడి తప్పుతున్న విద్యావ్యవస్థ**

**ప్రభుత్వ నిర్ణయమే శిరోధార్యం అంటున్న అధికారులు**

**మూతపడే దిశగా ప్రభుత్వ పాఠశాలలు**

**ప్రభుత్వ నిర్ణయంపై వెల్లువెత్తుతున్న విమర్శలు**

## వానాకాలంలో సగానికి పైగా

# సన్నాల సాగేనా..?



2లో...

**స్వల్పంగానే దొడ్డు రకాలు సాగా...**

**రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటనతో సన్నాలకు మళ్లిన రైతులు**

**బీపీటీ-5204, తెలంగాణ సోనా**

నల్లగొండ అర్బన్,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఒక్క బోనస్ ప్రకటనతో జిల్లాలోని రైతులంతా సన్నాలవైపు మల్లయన్నారు. జిల్లాలో 5.08 ఎకరాలతో వానాకాలంలో వరి సాగు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారులు ప్రణాళికలను రూపొందించారు. దీంట్లో అగ్ర భాగాన సన్న వడ్లు సాగు చేయనున్నారు.

# వానాకాలంలో సగానికి పైగా సన్నాల సాగేనా

మొదటి పేజీ తరువాయి

సన్నా వడ్లను ఎక్కువగా సాగు చేయుటకు సన్న విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. ఇన్నాళ్లూ వరి పంటలో సింహభాగం దొడ్డు రకాలే ఉండగా, ఈ ఏడాది వానాకాలం(ఖరీఫ్)కు వచ్చే సరికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతానికి భిన్నంగా ఈ సీజన్‌లో నూటికి 70 శాతం మంది రైతులు సన్నాలు సాగు చేసేందుకు ముందు వచ్చారు. దీంతో విత్తన దుకాణాల్లో ఎక్కువగా సన్నరకాల విత్తన వడ్లు అమ్ముడు పోతున్నాయి. ఏ రకాల విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారులను, డీలర్లను రైతులు సంప్రదించి కొనుగోలు చదేస్తున్నారు. చీడపీడలు సోకని మంచి దిగుబడి వచ్చే బీపీటీ-5204 రకాన్ని ఎక్కువ మంది రైతులు సాగు చేస్తున్నారు. ఎందుకంటే ఈ రకానికి ఎకరానికి 28-30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. తెలంగాణ సోనా, కునారం-1638, గంగా కావేరి లాంటి రకాలను కూడా కొనుగోలు చేసి తుకాలు పోస్తున్నారు. కొంతమంది జైశ్రీరాం, హెచ్‌ఎంటీ రకాలు కూడా సాగు చేస్తున్నారు. అయితే రైతులు సన్నరకాల వడ్లు సాగు చేసేందుకు ముందుకురావడంతో వ్యవసాయాధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, గతంలో దొడ్డు నుంచి సన్నాలకు మళ్లించడానికి అధికారులు అవగాహన సదస్సులు పెట్టి ఎన్ని ప్రయత్నాలు చేసినా రైతులు మారలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేసిన సన్నాలకు బోనస్ ప్రకటనతో ఒక్కసారిగా రైతులు సన్నరకాల వైపు ఆసక్తి చూపించారు. సన్న రకాలకు తెగుళ్లు, చీడపీడలతో పాటు దిగుబడి కూడా కొంత తక్కువగా వస్తుందని తెలిసీ కూడా బోనస్ వస్తుందనే ధైర్యంతో సాగు చేయడానికి ముందుకొచ్చారు. దొడ్డు రకాల విషయానికి వస్తే ప్రభుత్వ బోనస్ ప్రకటనకు ముందే కొంతమంది రైతులు తుకాలు పోశారు. దీంతో వారు సన్నాలకు మళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. 20-30 శాతం మట్టుకే దొడ్డు రకాలు పరిమితం అయ్యాయి. దొడ్డులో ఎంటీయూ-1010, జేజీఎల్-24423 రకాలను సాగు చేస్తున్నారు. ఈ దొడ్డు రకాలకు ఎకరానికి 30 క్వింటాళ్లకు పైబడి దిగుబడి వస్తుంది. జిల్లాలో వానాకాలం(ఖరీఫ్) సీజన్‌కు 5.19 లక్షల ఎకరాలకు పైగా వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో 70 శాతం వరకు సన్నాలే సాగయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

### విత్తన వరికి బోనస్ ఉందా?

సన్నాలు సాగు చేసే రైతులకే బోనస్ ఇస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనతో విత్తన వరిని సాగు చేస్తున్న రైతుల్లో కొంత ఆందోళన నెలకొంది. ఎందుకంటే వ్యాపారులతో బై బ్యాక్ ఒప్పందంతో చేసుకుని సన్నరకాల విత్తన వరిని సాగు చేసే రైతులు జిల్లాలో 20-30 శాతం ఉంటారు. చేతికి వచ్చిన విత్తన పంటను వ్యాపారులే తీసుకెళ్తారు. ఇలాంటి రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. సన్నాలతో విత్తన వరిని సాగు చేసే వారికి కూడా బోనస్ ఇవ్వాలని సంబంధిత రైతులు, కౌలు చేసే రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### పది ఎకరాలు సన్నాలే..

**గోరంట్ల రాఫెల్, కాంచనపల్లి రైతు**

కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తామని ప్రకటన చేయడంతో చాలా మంది రైతులు సన్నరకాల వరినే సాగు చేయడానికి ముందుకు వచ్చారు. నేను కూడా రెండు రకాల వడ్లు తుకం పోశాను, సొంతంగా పదెకరాల భూమిలో సన్నరకాలు సాగు చేస్తున్నాను.

# ఆరు మాసాలుగా అందని వేతనాలు

మొదటి పేజీ తరువాయి

వేతనాల కోసం వారు ఎదురుచూస్తున్నారు. పదవి కాలం ముగిసినప్పటికీ వేతనాలు ఇవ్వకపోవడంతో అసంతృప్తి చెందుతున్నారు. నల్లగొండ జిల్లాలో 350 మంది ఎంపీటీసీలు, 31 మంది ఎంపీపీలు, 31 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. ఒక జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉన్నారు. వీరందరికీ ఆరు మాసాలుగా వేతనాలు అందడం లేదు. సూర్యాపేట జిల్లాలో 235 మంది ఎంపీటీసీలు, 23 మంది జెడ్పీటీసీలు, 23 మంది ఎంపీపీలు, ఒక జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 177 మంది ఎంపీటీసీలు, 17 మంది ఎంపీపీలు, 17 మంది జడ్పీటీసీలు, ఒక జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉన్నారు. వీరందరికీ ఆరు మాసాలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వము అధికారంలో ఉన్నప్పుడు వేతనాలు పెంచింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌లకు నెలకు రూ.లక్ష, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు నెలకు రూ.13వేలు, ఎంపీటీసీలకు నెలకు రూ.6,500 చెల్లిస్తున్నారు. 2023 డిసెంబర్ నెల వరకు వేతనాలు చెల్లించారు. 2024 జనవరి నుండి వేతనాలు రావాల్సి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2021వ సంవత్సరంలో 30 శాతం వరకు వేతనాలు పెంచింది. ప్రజా ప్రతినిధులు పలుసార్లు ప్రభుత్వానికి విన్నవించడంతో అప్పుడున్న ప్రభుత్వము స్పందించి పరిస్థితులకు అనుగుణంగా వేతనాలనిపెంచింది. ఎంపీటీసీలకు ఎలాంటి అధికారాలు లేకపోవడంతో ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయారు. మండల పరిషత్ నుండి వర్కులు వస్తే కాంట్రాక్టు తీసుకొని పనులు పూర్తి గావించారు. పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టుకొని ఎంపీటీసీలుగా గెలుపొందితే తమకు ఎలాంటి ఆదాయ వనరులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము వేతనాలను పెంచింది. మండల పరిషత్‌లకు నిధులు కేటాయించడంతో కాంట్రాక్ట్‌కు పనులు తీసుకొని పూర్తి చేసి కొద్దో గొప్పో సంపాదించుకున్నారు. ఎంపీటీసీలుగా గెలిచి పెద్దగా సంపాదించుకున్నది లేదని తాజా మాజీ ఎంపీటీసీలు అంటున్నారు. మండల పరిషత్ సమావేశాలు జరిగినప్పుడు వెళ్లి సమస్యలపై మాట్లాడటం తప్ప వచ్చిన ప్రయోజనం ఏమీ లేదంటున్నారు. పదవి కాలం ముగిసినప్పటికీ ప్రజల మధ్య నుండి సేవలందిస్తామన్నారు. ప్రజా సమస్యల కోసం కృషి చేస్తామంటున్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు నిధుల కొరత కారణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్ట లేకపోయారు. చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో నష్టపోయామని పలువురు తాజా మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు అంటున్నారు. గౌరవితమైన నెలవారీగా చెల్లిస్తారనుకుంటే ఇవ్వకపోవడంతో మరింత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా సరిపడా నిధులు విడుదల చేయకపోవడంతో ఆశించిన స్థాయిలో పనులు చేపట్ట లేకపోయారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లకు రావలసిన నిధులు రాకపోవడంతో అభివృద్ధి పనులు వేగవంతం చేయలేకపోయారు. వివిధ పథకాల కింద నిధులు మంజూరు అయినప్పటికీ అరకొరగా ఉండడంతో పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయారు. గత ఐదు సంవత్సరాలు నిధుల మంజూరులో ప్రజా ప్రతినిధులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు. కొందరు వేతనాలపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రిజర్వేషన్ల స్థానంలో గెలిచిన వారికి ఆశించిన ప్రయోజనం కలగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వము స్పందించి పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను చెల్లించాలని తాజా మాజీలు కోరుతున్నారు. చేపట్టి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామపంచాయతీలతో పాటు మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులు ప్రత్యేక అధికారులు బాధ్యతలు కూడా చేపట్టారు. అభివృద్ధి పనులను సమీక్షిస్తున్నారు. గ్రామాలను పర్యటిస్తూ పరిస్థితులను తెలుసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేంతవరకు గ్రామపంచాయతీలు, మండల పరిషత్, పరిషత్తులు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగనున్నాయి.

# గంపగుత్తగా సాగుతున్న విద్యాబోధన

**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఇటీవల బదిలీల ప్రక్రియకు పచ్చజెండా ఊపడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలన్నీ ఉపాధ్యాయులు లేక వెలవెలబోయే పరిస్థితి దాపురించినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నామన్న తల్లిదండ్రులకు భరోసా కల్పించాలనే ఇటీవల ఒకవైపు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తూనే మరోవైపు బదిలీల ప్రక్రియకు తెరలేపడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు కోరుకున్న ప్రదేశాలకు వెళ్తున్నారు. దీంతో యాదాద్రి జిల్లా పరిధిలోని అనేక పాఠశాలలో ఏకోపాధ్యాయులతో విద్యాబోధన సాగాల్సిన దుస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే ఒక్కటి నుంచి 5వ తరగతి వరకు విద్యాబోధన జరిగే ప్రాథమిక పాఠశాలలో 18 సబ్జెక్టుల వరకు రోజు విద్యాబోధన నిర్వహించాల్సి ఉంది. బదిలీల ప్రక్రియతో 20 మంది లోపు విద్యార్థులు ఉన్నా పాఠశాలల్లో ఒకే ఒక ఉపాధ్యాయుడిని ఉంచుతూ మిగిలిన ఉపాధ్యాయులను బదిలీలలో కోరుకున్న ప్రదేశాలకు రిలీవ్ చేస్తుండడంతో ఏకోపాధ్యాయుడే 18 సబ్జెక్టులను విద్యాబోధన చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. గత్యంతరం లేని ఏకోపాధ్యాయుడు గంపగుత్తగా విద్యాబోధన జరుగుతుండడంతో విద్యాబోధన సక్రమంగా సాగడం లేదంటూ అనేకమంది విద్యార్థులు చెప్ప పెట్టకుండానే ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలల ఆకర్షణీయ హంగులకు ఆకర్షితులై విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు సప్పులు చేసి ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. దీంతో ఒకనాడు విద్యార్థులతో కళకళలాడిన ప్రభుత్వ పాఠశాలలు నేడు విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలలు వెలవెలబోవడమే కాకుండా అనేక పాఠశాలలను మూతపడిన సంఘటనలు సైతం యాదాద్రి జిల్లాలో లేకపోలేదు. ఇటీవల పదోన్నతులు కల్పించడంతో పాటు బదిలీలకు పచ్చజెండా ఊపడంతో ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు తాము కోరుకున్న పాఠశాలలకు రిలీవ్ అయ్యి వెళ్లిపోవడంతో సదరు పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో మండల రిసోర్స్ కార్యాలయంలో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌ను, కంప్యూటర్ ఆపరేటర్లను, ఎంఐఎస్ సిబ్బందితో తాళాలు తీయించి పాఠశాలలను కొనసాగించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల, పదోన్నతుల పుణ్యమా అంటూ గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, రాజాపేట, మోటకొండూర్ తదితర మండలాలలో ప్రాథమిక పాఠశాలను ఏకోపాధ్యాయుల గంపగుత్తవిద్యాబోధనతోనే పాఠశాలలను నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించకుండా బదిలీలకు, పదోన్నతులకు పచ్చజెండా ఊపడంతో ప్రభుత్వ నిర్ణయంపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో 481 ప్రాథమిక పాఠశాలలు, 68 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 163 ఉన్నత పాఠశాలలు కొనసాగుతుండడంతో వాటి పరిధిలో 38,277 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లా నుంచి 598 మంది ఎస్‌జీటీ టీచర్లు ఇటీవల బదిలీ అయ్యారు. వారి స్థానంలో ప్రభుత్వం నిర్వహించబోయే నూతన డీఎస్సీ ద్వారా భర్తీ అయితే తప్ప ప్రస్తుతం ఖాళీ అయిన ఉపాధ్యాయులను భర్తీ చేసే ప్రక్రియ దరిదాపులో కనిపించడం లేదు. జిల్లాలో 1774 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా, గతంలో 1214మంది విధులు నిర్వహించగా ఆ సంఖ్య ఇటీవల 1630 మందికి చేరింది. బదిలీలు, పదోన్నతులు కల్పించిన జిల్లాలో మరో 153 స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ స్థానాలు ఖాళీగానే ఉన్నాయి. కాగా ప్రభుత్వం ఒక వైపు పాఠశాలలను మౌళిక సదుపాయాల నిమిత్తం మన ఊరు, మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నా పాఠశాలలో విద్యాబోధన బోధించే ఉపాధ్యాయులే కరువు అవ్వడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేయాల్సిన విద్యార్థులే కరువు అవుతున్నారు. రోజు రోజుకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోతుండడంతో జూన్ 30న ఆ సమస్యను అధిగమించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్సీ నెం.బీ1/99 ద్వారా రేజలైజేషన్ నిబంధనలను అమలు చేయాల్సిందేనంటూ మండల విద్యాశాఖాధికారులకు ఆదేశాలు అందాయి. దీంతో కనీసం పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు అయినా ఉండి విద్యాబోధన చేసే అవకాశం లభించింది. ఇప్పటికైనా ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణ తరువాతనే బదిలీలు, పదోన్నతులపై బదిలీ అయిన ఉపాధ్యాయులకు స్థానచలనం చేస్తే తప్ప ప్రభుత్వ పాఠశాలల మనుగడ మాత్రం కొనసాగదు. అడ్డగూడూరు మండలం చిన్నపడిశాల, వలిగొండ మండలం బొపరాజుపల్లి పాఠశాలల్లో ప్రభుత్వం ఉపాధ్యాయులు లేకపోవడంతో సీఆర్పీలే విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన దుస్థితి దాపురించింది. జిల్లా పరిధిలోని ఆలేరు, తుర్కపల్లి, రాజాపేట, రామన్నపేట, తదితర మండలాలలో అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయుల గంపగుత్త విద్యాబోధనతోనే ముందుకు సాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఉన్నా విద్యావాలంటీర్లతోనైనా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన సాగించకపోతే గ్రామీణ ప్రాంతాలోని పేద విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారనుంది. కొసమెమింటంటో యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 712 ప్రభుత్వ పాఠశాలలు ముగ్గురే మండల విద్యాశాఖాధికారులే విధులు నిర్వహిస్తుండగా .. ఇటీవల జరిగిన బదిలీలలో ఉన్న ముగ్గురిలో ఇద్దరుఎంఈవోలు మేడ్చల్ జిల్లాకు బదిలీ కావడం గమనార్హం.

# యాదగిరిగుట్టపై అపచారం

**భువనగిరి, ప్రభాతవార్త :**

తాజాగా కొండపై మద్యం బాటిళ్ల కలకలం సృష్టించిన తీరుపై ఆలయ ఈవో భాస్కర్‌రావు వాటిని తొలగించి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామని సెలవుఇచ్చారు. ఇలాంటి పుణ్యక్షేత్రం సమీపంలోని బహిరంగ ప్రదేశంలో ఉన్నటువంటి బాత్రూమ్‌లో బాటిళ్ల దొరకడంతో అక్కడ ఉన్న భక్తులు విసుక్కొన్నారు. స్వామి వారి దర్శనానికి వెళ్లే క్యూలైన్‌లో తనిఖీల విషయంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. క్యూలైన్ మార్గంలో ఇలాంటి నిషేదిత వస్తువులు లోపలికి రాకుండా చూడాల్సిన బాధ్యత అక్కడ పర్యవేక్షిస్తున్న అధికారుల మీద ఆధారపడి ఉంది. మరోవైపు తనిఖీలు జరుపుతున్నామని చెబుతున్న అధికారులు క్యూలైన్ మార్గాల్లో నిషేదిత మందు, గుట్కా,సిగరేట్లు, బీడిలు, మొబైల్‌ఫోన్స్ లాంటివి తీసుకెళ్లకుండా తనిఖీలు అధికారులు ఏం చేస్తున్నారో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దైవ దర్శనం నిమిత్తం విచ్చేసిన భక్తులు కాలకృత్యాల సమయాల్లో బాత్రూమ్‌లకు వెళ్లే క్రమంలో అక్కడి మద్యంబాటిళ్లుచూసి అవాక్కయారు. దర్శనానికి వచ్చిన భక్తులు తెచ్చి ఉంటారా లేదా ఎవరైనా కావాలని చేశారనే అనే కోణంలో విచారణ జరుపుతున్నామని ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కొండ కింద నుంచి కొండపైకి విచ్చేసి భక్తులను పూర్తిస్థాయిలో బ్యాగులు, వాహనాలు, భక్తులను తనిఖీలు చేసి అనంతరమే కొండపైకి వెళ్లేందుకు అవకాశం ఉన్నప్పటికి అక్కడ ఉన్న నిఘా నేత్రాలు బాధ్యతతో కూడిన తనిఖీల్లో బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపించిందనడానికి ఇదొక్క నిదర్శనం. తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధి





చెందుతున్న యాదగిరి కొండపై మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# విద్యార్థి నాయకులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



బీబీనగర్, జూలై 5 ప్రభాతవార్త

బీబీనగర్‌లో గురువారం రా త్రి ముందస్తుగా అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు సందర్శించి పరామర్శించారు. విద్యార్థి, యువజన జెఏసి ఆధ్వర్యంలో టిజిపిఎస్‌సి కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చిన దృష్ట్యా యువజనులను ముందస్తుగా జెక్కి నాగేష్, కందుల మహేష్, ఎండి.మున్నా, ఏర్పుల అరవింద్‌లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు సిఐతో మాట్లడి అరెస్టు అయిన వారిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధయ క్షులు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, బిఆర్ఎస్



మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవాపురం గ్రామశాఖ అధ్యక్షులు బుయ్య కిషోర్‌గౌడ్ తదితరులున్నారు.

### బిజెవైఎం నాయకుల ముందస్తు అరెస్టు..

నిరుద్యోగ సమస్యలపై వి నతిపత్రం అందజేసేందెఉకు కలెక్టరేట్‌కు వెళ్తున్న బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి, మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్, ఉపాధ్యక్షులు కోతి ప్రదీప్‌గౌడ్ తదితరులను ముందస్తుగా గూడూరు టోల్‌గేట్ వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున ్న నిర్భందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు వృద్ధుడు మృతి

అనంతగిరి ప్రభాతవార్త:



గురువారం ఉదయం పాలారం తండా గ్రామానికి చెందిన ధరావత రాములు తండ్రి శివ్లా(75) తన గేదెలను తోలుకొని పాలరం వాగు వెళ్లి మధ్యాహ్నం సమయంలో గేదెలకు నీళ్ల తాపుటకు వాగు వద్ద గల చెక్ డ్యాంకు తీసుకొని పోగా ప్రమాదవశాత్తు కాలుజారి నీళ్లలో పడి మునిగిపోయి చనిపోయాడు. ఈ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనంతగిరి ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కోదాడ ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామ స్టేజి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు చెందిన కందుకూరి కిషోర్ రెడ్డి(18) తన చెల్లెలు నవీనతో కలిసి కోదాడలో కంప్యూటర్ క్లాస్‌కు వెళుతున్న క్రమంలో ఎర్రవరం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కిషోర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా నవీన తీవ్ర గాయాల పాలైనట్లు తెలిపారు. నవీనను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలి

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త



జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేసి 2 లక్షల ఉద్యోగాల నియామకం కోసం మెగా డిఎస్సీ ని ప్రకటించాలని బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు క్రిష్ణ డిమాండ్ చేశారు. శు క్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత ్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రజాస్వామ్య హక్కుల గురించి మాట్లాడి ఈ రోజు అధికారంలోకి వచ్చిన తర్వాత కంచలు ఏర్పాటు చేసి ఎక్కడిక్కడే నిర్భందించి అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీనే కారణమన్నారు. మెగా డిఎస్సీ తో పాటు నిరుద్యోగ భృతిపై సిఎం రేవంత్‌రెడ్డి తక్షణ ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామంలోని యాదాద్రి సేవా వృద్ధాశ్రమంలో అనుముల అంతయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతయ్య కుమారుడు అనుముల శ్రీనివాస్ తండ కృష్ణంరాజు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులున్నారు.

## ముందస్తు అరెస్టులు

నార్కట్‌పల్లి, జులై 7 ప్రబాతవార్త



నిరుద్యోగ సమస్యల పరిష్కారను డిమాండ్ చేస్తూ భాజపా యువమోర్చా పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడి ప్రకటన నేపథ్యం లో మండలంలోని యువ మోర్చా నాయకులను కలెక్టరేట్ ముట్టడికి వెళ్ళనివ్వకుండా ముందస్తు అరెస్టులు చేశారు స్థానిక పోలీసులు.ఎస్సై ఆంతిరెడ్డి ఆధ్వర్యంలో వారిని ముందస్తు అరెస్టు చేసి నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించగా వారి అరెస్టును నిరసిస్తూ అక్కడే ధర్నా చేపట్టారు నాయకులు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

నడిగూడెం,జూలై05, ప్రభాతవార్త :

ఎంపీపీల పదవికాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 23 మండలాలు ఉన్నాయి. 213 మంది ఎంపీటీసీలు, 23 మంది జడ్పీటీసీలు ఉన్నారు. ఈ నెల 3న ఎంపీపీ,ఎంపీటీసీల పదవికాలం 4న జడ్పీటీసీ జిల్లా పరిషత్ చైర్‌పర్స న్‌ల పదవికాలం ముగిసింది. వారంతా మాజీలుగా మారారు. ఈ క్రమంలో జిల్లాలోని 23 మండల పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించారు. గురువారం, శుక్రవారం వారు బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ భవన్ ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు జాయిన్ అయ్యారు. జిల్లా స్థాయి అదికారులను మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇక నుంచి అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరగనున్నాయి. మండల పరిషత్ సిబ్బంది కూడా వారి ఆధీనంలో పనిచేయనున్నారు. అంతసమన్వయంతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో అభివృద్ధి పనులు చేపట్టారు. మండల స్థాయిలో కూడా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. కొత్తపాలక వర్గాలు ఏర్పాడేంతవరకు గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగనున్నాయి.

## టాటా ఏసి ఢీ

..ఒకరి మృతి,ఇరువురికి గాయాలు

త్రిపురారం,5జులై,ప్రభాతవార్త:



టాటా ఏసి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందడంతోపాటు ఇరువురికి గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంజనపల్లి గ్రామానికి చెందిన మునగ మట్టయ్య (45) తన భార్య నాగలక్ష్మి,కూతురు దీక్షితతో కలిసి ద్విచక్రవాహనంపై త్రిపురారం వైపు వెళుతుండగా, త్రిపురారం నుండి అంజనపల్లి వైపు వెళుతున్న టాటాఏసి వాహనం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంవద్దగల ఇటుక బట్టీల సమీపంలో అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలించినట్లు తెలిపారు.పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మట్టయ్య చనిపోగా, అతని భార్య,కుమార్తె చికిత్స పొందుతున్నారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, చిన్న కుమార్తె ప్రమాదంలో గాయపడినట్లు తెలిపారు.మృతుని సోదరుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.

## తాళం వేసి ఇంట్లో చోరీ

చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం డి.నాగారం గ్రామంలోని వరకాంతం బాలమణి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దూరి బీరువాలో ఉన్న తులం బరువు గల ఒక జత చెవి కమ్మలు, కొంత నగదు అపహరించుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగోకి వచ్చింది. వరకాంతం సందీప్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సందీప్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. తల్లి అయిన బాలమణి గ్రామంలోని ఇంట్లో నివాసం ఉంటుంది. ఇటీవల ఆమె హైద్రాబాద్‌కు వచ్చిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి దూరి చోరీ చేసినట్లు గుర్తించారు. ఇరుగుపొరుగువారు తెలిపిన సమాచారం మేరకు ఇంట్లోకి వచ్చి చూడగా చోరీ జరిగిందని గుర్తించారు. ఈ మేరకు సందీప్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## వానరానికి అంత్యక్రియలు

చిట్యాల రూరల్, జులై 05, ప్రభాతవార్త:



కళ్లముందు మనిషి చనిపోతేనే పట్టించుకోని ఈ రోజుల్లో వానరానికి అంత్య క్రియలు నిర్వహించి పలువురు నేరడ గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తమ మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో విద్యుత్ స్తంభం పైకి ఎక్కిన వానరం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై శుక్రవారం మృతి చెందింది. గమనించిన ఆ గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారముతో వానరం మృత దేహానికి అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శత్రుజ్ఞ గౌడ్, గంజి దశరథ, గంజి జనార్ధన్, సంకోజు నర్సింహచారి, ఐతరాజు నర్సింహ, ముశం శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ In Bhondir 280 Sq Yards Independent House For Sale On Land Value Near Old Bus Stand Ready To Move, Ramesh- 9347392205.

(Ro.No.13554)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# దండోరా రజతోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలి

కోదాడ ప్రభాతవార్త:
7ఈనెల 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మాదిగ దండోరా రజతోత్సవ వేడుకలను మాదిగ, మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు దశాబ్దాల క్రితం 1994లో ఏర్పాటు అయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రజతోత్సవ ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాదిగ మేధావులు హాజరవుతున్నట్లు తెలిపారు. మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఏబీసీడీ వర్గీకరణే లక్ష్యంగా గత 30 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. కవులు, కళాకారులు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు, రజతోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం



చేయాలన్నారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, మండలాల అధ్యక్షులు బొల్లెపోగు స్వామి, కందుకూరి నాగేశ్వరరావు, కొత్తపల్లి శ్రీను, పిడమర్తి బాబురావు, నూక పొంగు రాంబాబు, సోమ నరసయ్య, గురవయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి నిరంతర కృషి

నడిగూడెం,జూలై05, ప్రభాతవార్త :



మండల పరిషత్ అధ్యక్షురాలు యాపాకుల జ్యోతిమధుబాబు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ పదవికాలం తాజా మాజీ ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు ఎంపీటీసీలు, జడ్పీటీసీ, పదవికాలం ముగిసిన సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ .. మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీగా ఎన్నికై ప్రజలకు సేవ చేయడం అదృష్టమని అన్నారు. రెండుసార్లు జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీపీగా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ,జడ్పీటీసీలను కూడా సన్మానించారు. పదవికాలం ముగిసినప్పటికి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, నాయకులు పాలడుగు ప్రసాద్, సురేష్, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో దుర్గాప్రసాద్, తాజా మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సహజ సిద్ధంగా చీడ పీడల నివారణ


నడిగూడెం ప్రభాతవార్త:
పెసర పంటలో ఆశించే చీడ పీడలను సహజ సిద్ధ పద్ధతులతో నివారించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని నారాయణపురంలో పలువురి రైతుల పెసర పంట క్షేత్రలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. చిత్త పురుగులు, తామర పురుగులు, తెల్లదోమ, పేనుబంక, పొగాకు లద్దె పురుగుల నివారణకు వేప గింజల ద్రావణం లేదా వేప నూనె లేదా లీటరు నీటికి 5 మిల్లీ లీటర్లు లేదా నీమస్త్రం వారం రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. బూడిద తెగులు, ఆకుమచ్చ తెగులు, ఆకు ముడత, ఎల్లో మోసక్ తెగులు నివారణకు పేడ, ఆవు మూత్రం, ఇంగువ ద్రావణం రెండు వారాల వ్యవధిలో రెండు సార్లు, పుల్లటి మజ్జిగ ద్రావరణం 100 లీటర్ల



నీటిలో 8 లీటర్లు వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. దీంతో రైతులకు పెట్టుబడి తగ్గుతుందని, నాణ్యమైన పంట దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సీతారాంరెడ్డి, నర్సింహారెడ్డి, వేణు, బాలరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేస్తే గుర్తింపు

నడిగూడెం,జూలై05, ప్రభాతవార్త :



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన సామినేని శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, గడ్డం వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాసరావులను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ... చిత్తశుద్ధితో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇక్కడ పనిచేసిన సమయంలో సన్మాన గ్రహీతలు అందరి మన్ననలను పొందారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో తోడ్పడ్డారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల పెంపు సంఖ్యకు కృషి చేశారని అన్నారు. వారి సేవలను కొనియాడారు. ఇక్కడ పనిచేసిన కాలంలో సహకరించిన వారిందరికి సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అలీల్ అహ్మద్, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, మీరాజ్ ఉద్దీన్, మౌలానా, డా.కత్తి వెంకటేశ్వర్లు, అహల్యాదేవి, పర్వతాలు, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మునగాల ప్రభాతవార్త:
మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కమిటీ ఆధ్వర్యంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్యలు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ జూలై 7 నాటికి 30 వసంతంలోకి అడుగుపెడుతుందని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ చరిత్రలో ఉద్యమాల ద్వారా సమస్త పీడిత వర్గాలకు అండగా నిలిచామని, తెలుగు నేల మీద అనేక అంశాల మీద పోరాటాలు చేసి సాధించుకున్న చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో మాదిగలు వెంటనే ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ఏర్పాటు చేసి, జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేపట్టి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మునగాల మండల మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, చిర్ర విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈదుల వాగు తండాలో డ్రై డే

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఈదుల వాగు తండాలో మాధవరం సబ్ సెంటర్ ఆధ్వరనంయలో డ్రై డే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హెల్త్ సిబ్బంది దోమల నివారణలో భాగంగా ఇంట్లోనే నీటి నిల్వ ప్రదేశాలను పూర్తిగా క్లీన్ చేయడం జరిగింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి శిరీష, ఏఎన్ఎం లలిత, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా గడ్డం లక్ష్మీనారాయణ

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన యువజన నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్‌ను బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులుగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అందజేశారు. అనంతరం గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ.. యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తానని అన్నారు. సమస్యల పట్ల ఐక్యం చేసి పోరాడుతామన్నారు. ఎన్నికకు సహకరించిన బీసీ విద్యార్థి సంగం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే దోమలను నివారించవచ్చు

-హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో నర్సింహులగూడెం గ్రామంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత, దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కె.పదనట్మ, పి.పావని, ఆశా కార్యకర్తలు జ్యోతి, రమణ, సుధారాణి, లక్ష్మి, నాగమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం కలెక్టరేట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తత





-పోలీసులకు, బీజేవైఎం కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాటల, అరెస్ట్
-నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మోసగించింది
-బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త: మెగా డీఎస్సీని నిర్వహించాలని, గ్రూప్ 1,2 పోస్టుల సంఖ్యలను పెంచాలని కోరుతూ బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం నలగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద బీజేవైఎం నాయకులు ఆందోళన చేస్తున్న, నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. తీవ్ర తోపులాటలో మధ్య బీజేవైఎం నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులపై నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, మెగా డిఎస్సిని వేసి నిరుద్యోగులకు వెంటనే ఆదుకోవాలని, లేనియెడల రాబోయే రోజుల్లో తీవ్రంగా ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రాఖీ, బీజేపీ రాష్ట్ర నాయకులు వీరెల చంద్రశేఖర్, గోలి మధుసూదన్ రెడ్డి, నాగిరెడ్డి, సాయి, లోహిత్ రెడ్డి, కిరణ్, లింగరాజు, గోపి, బోడిగ భరత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాఅన్నప్రసాద కార్యక్రమంలో

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మాత అన్నపూర్ణేశ్వరి అమ్మవార్ల మహాఅన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి అమావాస్య రోజున దాతల సహాయ సహకారంతో స్వామి వారి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు తెలిపారు. పట్టణ కేంద్రానికి చెందిన రేపాల భాస్కర్ ధర్మపత్ని అలివేలుమంగ జా జ్ఞపకార్థం వారి కుటుంబ సభ్యులు రేపాల శివశంకర్ చైతన్య, రేపాల యాదగిరి ప్రవంతి దంపతులు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయ సహకారాలను అందించారు. అమావాస్య పురస్కరించుకుని ఆలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలను ఆలయ అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల నడుమ జరిపించారు. భక్తులను పడించే అనేక బాధక సాధకాలు అమావాస్య రోజు స్వామి వారి పూజాది కార్యక్రమాలలో పాల్గొని మహా అన్నప్రసాదాన్ని స్వీకరించిన వారికి లభిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, సత్యం ఫౌండేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెల అమావాస్య జాతర ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా తరలి వచ్చే భక్తులతో శుక్రవారం ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. అమావాస్య సందర్భంగా వచ్చే భక్తులకు ప్రతి నెల యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమం చెర్వుగట్టు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని గత చాలా కాలంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం అమావాస్య సందర్భంగా కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని దాత సహకారంతో ఏర్పాటు చేశారు. వాసవీ మాత అనుగ్రహంతో సేవయే పరమావధిగా జీవిస్తున్న తాము దాతల సహకారంతో ప్రతి నెల ఈ ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ నిర్వాహకులు రంగ శేఖర్ తెలిపారు. దాతలు ఎవరైనా ఈ కార్యక్రమంలో భాగం కావచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవఅధ్యక్షులు మీలా సోమయ్య, శ్రీనివాస్, పలువురు దాతలు, ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని ప్రత్యేక ప్రార్థనలు

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



వర్షాలు సకాలంలో కురిసి రాష్ట్ర ప్రజలు , రైతులు సుభిక్షంగా ఉండాలని మహమ్మదీయులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మస్జిదే సరా ఏ మీర్ ఆలం లో శుక్రవారం సమాజ్ తరువాత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## దోమల బాధనుండి నివారణ కొరకు

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త

మారుతున్న వాతావరణం దృష్ట్యా వచ్చే వానాకాలంలో ప్రజలు దోమకాటుకు గురై అంటువ్యాధుల బారినపడకుండా ఉండేవిధంగా నార్కట్‌పల్లి పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామంలో గ్రామపంచాయితీ సిబ్బందితో గ్రామ పంచాయితీ కార్యదర్శి సుభానీ ఆధ్వర్యంలో దోమల నివారణ మందును పొగగొట్టాల ద్వారా అన్ని వీధులలో వ్యాపింపజేశారు.






## రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతుంది

-మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్




**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:** బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోతే ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంటు ప్రభారి చింతల రామచంద్ర రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ప్రభారి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బండారవు లింగస్వామి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దును చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



తనకు వ్యవసాయంలో సాయంగా ఉన్న ఎద్దును చిత్రహింసలకు గురి చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎనుగులదొరి గ్రామానికి చెందిన మహేశ్వరం సుధాకర్‌కు చెందిన ఎద్దును గురువారం రాత్రి తాను కౌలుకు తీసుకున్న యల్లారెడ్డిగూడెం రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ బావి వద్ద కట్టేశారు. ఉదయం తాను తిరిగి తన పనులకు వచ్చే సమయానికి కట్టేసిన చోటే మృతి చెంది ఉండడం చూసి విస్తుపోయారు. ఎద్దును కట్టేసిన చోటనే అవే తాళ్లతో ఊపిరి ఆడకుండా బిగించి, తోకను సైతం గుంజుకు ట్టేసి చంపారని కన్నీటి పర్యంతం అవుతూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా చేశారు. వెటర్నరీ వైద్యులు డా॥నాయక్ పోస్టుమార్టం నిర్వహించారు. ఎద్దు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

## ఆత్మీయ సన్మానం

**నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి జడ్‌పిటిసిగా, నల్లగొండ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా గత 5 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించి పదవీ కాలం పూర్తిచేసుకున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మండల నాయకులు భాషపాక రవికుమార్ తదితరులు ఆయనకు ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. తన పదవీ కాలంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా సేవలందించారని కీర్తించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బిజెవైఎం నాయకుల అక్రమ అరెస్టు



**చింతపల్లి,5జులై,ప్రభాతవార్త:**
బిజెవైఎం నాయకుల అక్రమ అరెస్టులు సిగ్గు చేటని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడికి బిజెవైఎం పిలుపునివ్వడంతో చింతపల్లి,బిజెపి,బిజెవైఎం నాయకులను శుక్రవారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బొడ్డు మహేష్‌గౌడ్ మాట్లాడుతూ తమ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,దానిని ఆపాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చేరికలమీద ఉన్న శ్రద్ధ విద్యార్థుమీద లేకపోవడం బాధాకరమన్నారు.గ్రూప్-2,3 పోస్టులను అదనంగా పెంచాలని డిమాండ్ చేశారు.జాబ్ క్యాలెండ్‌ను వెంటనే ప్రకటించాలని,పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు జివో నెంబర్ 46 రద్దుచేసి వారికి న్యాయం చేయాలని అన్నారు.అన్ని నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన బిజెవైఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఎలాంటి నిరసనలకు,ధర్నాలకు పిలుపు ఇవ్వక పోయినా ప్రభుత్వం మారింది కానీ ప్రభుత్వ తీరు మారలేదు, అక్రమ అరెస్టులు ఆగడంలేదని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో రాపర్తి సతీష్,గజ్జె అభినవ్,సోమరాజు ప్రదీప్,కుందేళ్ల శ్రీశైలం, కంచుకట్ల వినోద్,గడ్డి మహేందర్,చనమోని అరవింద్, పాల్గొన్నారు.

# బలిదాన్ దివాస్ పక్షోత్సవాలు

**చండూరు,5జులై,ప్రభాతవార్త:**



డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి బలిదాన్ దివాస్ పక్షోత్స వాలను పురస్కరించుకొని బిజెపి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుండి ఆదివారం వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో గల ప్రతి ఒక్క బూతులో సామూహికంగా 10మొక్కలు విధిగా అందరూ నాటాలని అన్నారు. పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ అమ్మ పేరుమీద ఒక మొక్కను నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమనరసింహ,సముద్రాల వెంకటేశ్వర్లు,భూతరాజు శ్రీహరి, సోమశంకర్,మాదగోని స్వామి,ఇరిగి ఆంజనేయులు,భూతరాజు స్వామి, గండు శ్రీకాంత్,దోటి శివ,కటిక నరేష్, వడ్డేపల్లి శేఖర్,భూతరాజు రామకృష్ణ,గండూరి మల్లేష్,భూతరాజు వేణు,తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించేవరకు సమ్మె విరమించేది లేదు

..సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**చండూరు,5జులై,ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించేవరకు సమ్మె విరమించేది లేదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.శుక్రవారం చండూరు మండల కేంద్రంలో చండూరు మున్సిపల్ కార్మికుల సమ్మె 5వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెంచిన వేతనాలు అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు.చండూరు మున్సిపాలిటీకి సరిపడా బడ్జెట్ కేటాయింపులు లేవని,చండూరు పాలకవర్గం, అధికారులు దీనిని సరిదిద్దుకునే చర్యలు తీసుకోవాలని, కార్మికులను ఆదుకోవాలని తెలిపారు.నెల నెలా




జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ,అధికారుల నిర్లక్ష్యం కారణంగా వారికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు.కార్మికులకు వారసత్వ ఉద్యోగం, పిఎఫ్,ఎస్ఐ అమలుతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని,సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏర్పుల యాదయ్య,కెవిపిఎస్, సిఐటియు, తెలంగాణ మున్సిపల్ , వర్కర్స్ అండ్ ఎంప్లాయి యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

**చింతపల్లి,5జులై,ప్రభాతవార్త:**
ప్రస్తుతం కురుస్తున్న వర్షాలవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తెలిపారు. డాక్టర్ శ్రీదేవి చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని స్కూల్ ఆవరణలో పరిశుభ్రతను,వంట గదులను,టాయిలెట్స్‌ను పరిశీలించి విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.వింజమూరు గ్రామంలో డాక్టర్ ఇక్బాల్ గ్రామ పంచాయతీలో హెల్త్ క్యాంపు వైద్య సిబ్బంది వీధుల్లో సందర్శించి మురికి నీరు నిల్వలను గుర్తించి గ్రామ పంచాయతీ సెక్రటరీకి తెలియజేశారు.మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని,మురికి నీటిలో దోమలు వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని ప్రజలకు వివరించారు. అదేవిదంగా మాల్ విటి నగర్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ,విటి నగర్,విటి నగర్ గ్రామ పరిధిలో వైద్య సిబ్బందితో కలిసి వీధుల్లో తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఇండ్లముందు ఉన్న పాత వస్తువులలోవర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని పలువురికి వివరించారు.అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమలు,ఈగలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.తాగు నీటిని వేడి చేసి తాగాలని,ఎప్పటికప్పుడు వేడి వంటకాలను తీసుకోవాలన్నారు.తాగునీటి సరఫరా అయ్యే పైపులను గుంతలలో ఉంచరాదని తెలిపారు. జలుబు,దగ్గు ,జ్వరం,చలి ఉంటే తక్షణమే ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








# బెల్ట్‌షాపులపై పోలీసుల తనిఖీ

...మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన

**మునుగోడు,5జులై,ప్రభాతవార్త:**



మునుగోడులోని కొరటికల్ గ్రామంలో శుక్రవారం బెల్టుషాపుల తనిఖీలు నిర్వహించినట్లు మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.చండూరు ఈ సందర్భంగా ఆయన చండూరు సిఐ ,మునుగోడు సిఐ వెంకటేశ్వర్లు, గట్టుప్పల్ ఎస్ఐ, సిబ్బందితో కలిసి బెల్టుషాపులపై రైడ్ చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు,యువతకు మత్తుపదార్థాల వినియోగం,వాటివల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.అక్రమ మద్యం అమ్మవద్దని,మత్తు పదార్థాలు సేవించవద్దని అన్నారు.అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఈ జీవితం ప్రజా సేవకు అంకితం

...ఎంపిటిసి భీమనపల్లి సైదులు

**మునుగోడు,5జులై,ప్రభాతవార్త:**



పదవిలో ఉన్నా లేకున్నా తన జీవితం ప్రజా సేవకే అంకితం అని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు అన్నారు.ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిఫాం ఇచ్చిన మనుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశీస్సులతో ఎంపిటిసిగా తాను గెలుపొందడం జరిగిందని,తన గెలుపుకు సహకరించిన కిష్టాపురం,ఇప్పర్తి గ్రామ ప్రజలకు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ధన్యవాదాలు తెలిపారు.తనకు అండదండా నిలిచిన రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై కూడా ప్రజల సహాయ సహకాలతో తాను ప్రజా సేవలో ఉంటానని, ప్రజా సేవకే తన జీవితం అంకితమని ఆయన తెలిపారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**చింతపల్లి,5జులై,ప్రభాతవార్త:**
ప్రతి అమావాస్యకు మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు దేవస్థాన కమిటి చైర్మన్ ఊరె లక్ష్మణ్ తెలిపారు.ప్రతి అమావాస్యకు సుమారు 300మందికి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.అన్నదానం కృష్ణమాచారి దంపతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి పాండియన్,దేవస్థాన కమిటి సభ్యులు మద్దేల కృష్ణ,స్టార్‌టివి ఆంజనేయులు ,చేపూరి నారాయణ చారి,బిజెపి రాష్ట్ర నాయకులు యాస అమరేందర్‌రెడ్డి, గోవిందు రాజు,కాగు రమేష్,భారతమ్మ, ఈశ్వర్,ఆర్కపెల్లి కృష్ణయ్య,అంజాలు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు విరమణ లేదు

కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నమ్ముల విజయ్ కుమార్ గౌడ్

**చిట్యాల రూరల్, జులై 05, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో నిబంధనలకు మేరకు ఎంపిటిసిల పదవీకాలం ముగిసిందని ప్రజాసేవకు కాదని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ ఎంపిటిసి సభ్యురాలుగా దుబ్బ పద్మకుమార స్వామి ఐదేళ్ళ పదవికాలం ముగిసిన సందర్భంగా ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపిటిసి సభ్యులుగా తమకు వచ్చిన అవకాశాలతో గ్రామాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. తమపై నమ్మకాన్ని పెట్టుకొని గెలిపించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు బండ కిష్టయ్య, నాయకులు



బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, బత్తుల సత్తయ్య, గోపగోని నర్సింహ, చెరుకు స్వామి, బుస్సు మధుసూదన్, అంబాల ప్రవీణ్‌కుమార్, బొడిగె బాలరాజ్, అన్నెబోయిన రమేష్, కాసర్ల నర్సింహ, నక్కిర్తి శ్రీనివాస్, రెడపాక యాదయ్య, జోగు రామకృష్ణ, మిద్దెల మధు, దోర్నాల వంశీ, జవాజి మహేష్, చెరుకు వెంకటేష్, చెరుకు రవికాంత్, నమ్ముల లోకేష్, కురుపతి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన నేరడ విద్యార్థులు

*చిట్యాల రూరల్, జులై 05, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థినిలు బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారు. గురువారం విడుదలైన బాసర ఐఐఐటి ఫలితాల్లో చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన పొట్టబత్తిని ఫణిశ్రీ, కొన్నె హన్సికలు సీట్లు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. రామ్మోహన్ తెలిపారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో 10జిపిఏ సాధించిన ఫణిశ్రీ, 9.8 జిపిఏ సాధించిన హన్సికలు ఇద్దరు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయులు అభినందించారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి సత్ఫలితాలు




సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.




# నకిరేకల్ టు కేతేపల్లి ఎక్స్‌ప్రెస్ చార్జి రూ. 50

*కేతేపల్లి, జులై 05, ప్రభాతవార్త:*




నకిరేకల్ నుంచి కేతేపల్లికి ఎక్స్‌ప్రెస్ బస్ చార్జి రూ. 50 వసూలు చేయడం దారుణమని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్డినరీ బస్ చార్జీ రూ.20 ఉండగా ఎక్స్‌ప్రెస్‌కు రూ.50 ఎలా వసూలు చేస్తారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. కాగా కేతేపల్లి నుంచి సూర్యాపేటకు రూ. 30 చార్జీ కాగా అంతకంటే దగ్గరగా వున్న దూరానికి రూ. 50లు వసూలు చేయడం అన్యాయమని అన్నారు. నకిరేకల్ టు నల్లగొండ 26 కి.మీ. వుండగా ఎక్స్‌ప్రెస్ చార్జి రూ.50 అని కేతేపల్లి నుంచి నకిరేకల్‌కు 10 కి.మీ లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు ఈ చార్జీని సవరించాలని వారు కోరుతున్నారు.

# కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

*చిట్యాల రూరల్, జులై 05, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామాల పరిధిలోని కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు లింగారెడ్డి ప్రధాన కార్యదర్శి లింగస్వామిగౌడ్, సహాయ కార్యదర్శి శ్రవణ్, నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పిసిబి అధికారులు వెంటనే పరిశ్రమలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో అధికారులు స్పందించి ఆయా గ్రామాల పరిధిలోని పరిశ్రమలను పరిశీలించి కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు వారు పేర్కొన్నారు.

# విద్యార్థి నాయకుడు నవీన్ అరెస్టు

*నార్కట్‌పల్లి, జులై 7 ప్రబాతవార్త*

తెలంగాణ నిరుద్యోగ జేఏసి పిలుపునిచ్చిన ఛలో టిజిపిఎస్‌సి ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో మహాత్మాగాంధి యునివర్సిటీ బిఆర్‌ఎస్‌వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్‌ను పోలీసులు అర్ధరాత్రి 11 గంటలకు అరెస్టు చేయడం పట్ల నిరసనలు వెల్లువెత్తాయి.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాన్ని ఏ శక్తులు ఆపలేవని, విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు

# జల శక్తి అభియాన్ బృందం పర్యటన

*నార్కట్‌పల్లి, జులై 7 ప్రబాతవార్త*



జల సంరక్షణ జీవ సంరక్షణ, నీటిని కాపాడడానికి చెట్లను పెంచడంతో పాటు కాలుష్య కారకాలను నివారించడానికి ప్రయత్నించాలని అధికారులు పిలుపునిచ్చారు.శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని అధికారులు సందర్శించారు జల శక్తి అభియాన్ కేంద్ర బృందం సభ్యులు మరియు అధికారులు.గ్రామాలలో నీటి వినియోగం, వర్షం నీటిని ఆదా చేయడం వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో మెహెందీ శ్రీ డిబాషిష్, పంచాయితీ రాజ్ శాఖ అదనపు కలెక్టర్ పూర్ణచందర్, పిడి డిఆర్‌డిఏ నాగిరెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఓ నవీన్, క్లస్టర్ ఏపిడి యాదయ్య, ఈసి ధార రాంబాబు, పంచాయితీ కార్యదర్శి రామస్వామి , టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనయ్య, కృష్ణవేణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రీ సంఘానికి భవనం ఏర్పాటు చేయాలి

*నార్కట్‌పల్లి, జులై 7 ప్రబాతవార్త*

మండలంలోని అమ్మనబోలు గ్రామంలో భవన కార్మికులకు , తాపీ మేస్త్రీ సంఘానికి ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆ సంఘం అధ్యక్షుడు కొంపల్లి సైదులు కోరారు.శుక్రవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని భవన కార్మికుల తరఫున వినతి పత్రాన్ని అందజేశారు.



# ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*చిట్యాల, జులై 05, ప్రభాతవార్త:*



ఎమ్మార్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరణలు చేసి జులై 7న మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాదిగలు తెల్ల అంగీలు, నల్ల ప్యాంట్లు డ్రెస్‌కోడ్‌తో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ, జిల్లా కార్యదర్శి పెరిక లింగస్వామి యాదవ్, జిల్లా నాయకులు నోముల పురుషోత్తం మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు రుద్రవరం లింగస్వామి మాదిగ, నందిపాటి సురేష్ మాదిగ,మేడి అర్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి



**చిట్యాల, జులై 05, ప్రభాతవార్త:** నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా పోరాటం చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులు చేయడాన్ని అందరూ ఖండించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట నరేష్ అన్నారు. ప్రభుత్వం అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరు అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాలను కల్పిస్తానని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట రమేష్ గోలి సాయికిరణ్, ఎస్‌ఎఫ్ఐ మండల నాయకులు అరూరి ప్రణీత్ ఉన్నారు.

## విద్యార్థులు ఆకర్షించేలా విద్యాబోధన ఉండాలి

### ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా విద్యా బోధన ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, హెచ్ఎంలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధన విధానాన్ని ప్రవేశపెట్టి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా బోధనలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. కొత్త నైపుణ్యాలతో కూడిన విద్యఏను అందించాలని, ఈ సంవత్సరంలో ఆశించిన ఫలితాలను సాధించాలని దానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా పరిశీలిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆకాశం వైపు.... ఆయకట్టు రైతాంగం చూపు.....

**సాగర్ నిండేనా.....సాగు.....సాగేనా....?**

**ఆందోళనలో ఆయకట్టు రైతాంగం**

**రైతాంగం చూపు....సాగర్ వైపు....**

**60శాతం పోసిన నార్లు....బోర్లపైనే ఆధారం...**

**ఆడపా దడపా కురుస్తున్న వర్షాలతో...ఆవిరవతున్న ఆశలు..**

**హుజుర్‌నగర్(గరిడేపల్లి), ప్రభాతవార్త :**

ఇదిగో... ఈసారి నైరుతి రుతుపవనాలు ముందే వచ్చాయి... ఇక జోరుగా వర్షాలు కురుస్తాయి అని వాతావరణశాఖ ప్రకటించడంతో రైతాంగంలో ఆనందాలకు ఆవధులు లేకుండా పోయాయి... కాని ఏది నైరుతి రుతుపవనాల జాడ అంతంత మాత్రంగానే ఉండటంతో రోజురోజుకు ఆయకట్టు రైతాంగంలో నిరాశ మొదలైంది... ఆడపా దడపా కురుస్తున్న వర్షాలతో ఆయకట్టు రైతుల్లో ఆశలు ఆవిరైపోతున్నాయి... జూన్ నెలలో సాధారణంగా జిల్లాలో 147 మి.మీ. వర్షపాతం నమోదు కావల్సి వుండగా కేవలం 96 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. అంటే సాధారణ వర్షపాతం కంటె తక్కువగా నమోదు కావటంలో రైతుల్లో ఆందోళన మొదలయ్యింది...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద 3లక్షల79వేల318 ఎకరాలు సాగవుతుండగా, నల్లగొండ జిల్లాలో ఒక లక్షా 41వేల527 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో 2లక్షల 29వేల 791 ఎకరాలు అధికారికంగా రైతులు సాగు చేస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్‌కు కూడా సాగర్ నీరు రాకపోవటంతో పంటలు వేయక, వేసిన పంటలు ఎండిపోయి ఆయకట్టు రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం జూలై 4వ తేది వరకు సాగర్ రిజర్వాయర్‌లో 503.90 అడుగుల నీటిమట్టంతో డెడ్ స్టోరేజిలో ఉంది. గత ఏడాది ఖరీఫ్‌లో కూడా వర్షాలు సరిగ్గా కురవకపోవడం, సాగర్ రిజర్వాయర్ నిండకపోవటంతో రైతులు బోర్లు, చెరువులు, వర్షాలను నమ్ముకుని వేసిన పంటలు చేతికందకుండానే పోయాయి. పంటల చివరి సమయంలో సాగర్ నుంచి తడుల రూపంలో ఆయకట్టును ఆదుకునేందుకు ప్రభుత్వం నీటిని విడుదల చేసినప్పటికి పలితం లేకుండా పోయింది. కేవలం బోర్లు ఆధారంగా ఉన్న పంటలు మాత్రం కష్టంగా బయటపడ్డాయి. ఇక సాగర్ నీరు,వర్షాల ఆధారంగా ధైర్యంతో వేసిన పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారు. ఇక రబీ సీజన్ కూడా అంతే సాగర్ రిజర్వాయర్‌కు నీరు రాలేదు....వర్షాలు కురువలేదు...అయినా రైతులు నీటి ఆధారంగా అంటే బోర్ల ఆధారంగా పంటలు వేశారు..కాని వర్షాలు రాకపోవడంతో చెరువులలో కూడా నీరు ఇంకి పోవడం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఊహించని విధంగా భూగర్భ జలాల నీటిమట్టం తగ్గిపోవడంతో బోర్లు కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో రబీలో బోర్ల ఆధారంగా వేసిన పంటలు కూడా చాలా వరకు ఎండిపోవటంతో రైతులకు కన్నీరే మిగిలింది. ఇక వేసవికాలంలో ఈసారి ఎన్నడు లేనంతగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావటంతో రైతులు ఎంత ఎండ కాస్తే అంతగా వర్షాలు కురుస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితులలో వాతావరణ శాఖ కూడా ఈసారి నైరుతి రుతు పవనాలు ముందే వచ్చాయనే చల్లని వార్త రైతుల్లో ఆశలు నింపింది. కాని అది కూడా అదియాశే అయ్యింది. జూన్ నెల పూర్తియిన్పటికి సరైన వర్షాలు ఇప్పటివరకు కురవలేదు. అడపాదడపా కురిసిన వర్షాలతో రైతులు పది రోజుల క్రితం దుక్కులు దున్నారు. నాలురోజుల క్రితం కురిసిన వర్షంతో ఆయకట్టులో 60శాతం రైతులు నార్లు పోశారు. 20 శాతం మంది రైతులు దుక్కులు దున్ని మరోసారి వర్షం కురిస్తే నార్లు పోసేందుకు సిద్దంగా ఉన్నారు. 20 శాతం మంది రైతులు మాత్రం నేరుగా వెదజల్లే విధానంలో పంట వేసే ఆలోచనలో ఉన్నారు.

అయితే ఖరీఫ్ సీజన్ ఇంకా ఉంది కాబట్టి సాగర్ ఎగువ భాగాన పెద్ద ఎత్తున వర్షాలు పడి ఆల్‌మట్టి, శ్రీశైలం రిజర్వాయర్‌లు నిండి సాగర్‌కు నీరు రావల్సి వుంది. కాని అన్ని రిజర్వాయర్‌లలో కూడా నీరు అడుగంటింది. దీంతో పెద్ద ఎత్తున వరద వస్తే రిజర్వాయర్లు నిండే అవకాశం ఉంది. సాగర్ ఎగువ భాగా ఆస్థాయిలో వర్షాలు పడుతాయా.... అలా పడితే సాగర్‌లో కనీస స్థాయి కన్న నీరు చేరితే ఆయకట్టులో ఆగస్టు చివరి వారంలో కూడా సాగర్ నీటిని విడుదల చేసిన సమయాలు చాలా ఉన్నాయి. రైతులు జూలై, ఆగస్టు నెలలపైనే ఆశలు పెట్టుకున్నారు. ఒకవేళ సాగర్‌కు నీరు రాకపోతే ఆయకట్టులో వర్షాలు పడినా కేవలం బోర్లుపై ఆధారపడిన వార మాత్రమే కొంత సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆయకట్టు పరిధిలో భూగర్భజలాలు కనీస స్థాయికంటే తక్కువగా పడిపోయాయి. గ్రామాలల్లో తాగునీటికి ఉపయోగించే బోర్లుకు కూడా నీరు రావటం లేదంటే భూగర్భజలాలు ఏస్థాయిలో పడిపోయాయో అర్థం అవుతుంది. ఈ విపత్కర పరిస్థితులన్నింటిని దాటి రైతుల ఆశలు నెరవేరుతాయా అనేది ప్రశ్నగా మిగిలింది. తమ ఆశలు ఆవిరి కాకుండ ప్రకృతి కరుణించాలని ఆశగా రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు...





## ఆలయ మర్యాదలతో స్వాగతం

**మంగపేట జూలై 5, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భ ఆలయంలో స్వామి విగ్రహ విశిష్టతను కలెక్టర్‌కు వివరించారు.

ఆయన పేరుతో అర్చన చేశారు స్వామి వారి విషిష్టతను, స్వామి వారు ఉన్న గుట్ట విశిష్టతను, నిత్యసెలయేరు చింతిమణి గురించి వివరించారు.

అనంతరం ఆయనకు పూజారులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాధాలు, శేషవస్త్రాలు అందించారు. అనంతరం మంత్రి సీతక్క ఆదేశాలతో మంగపేట మడంల కేంద్రంలో టీజీఆర్టీసీ బస్టాండ్ కొరకు కెటాయించిన స్థలాన్ని పరిశీలించి త్వరలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని తహాశీల్దార్‌ను ఆదేశించారు.

ఈకార్యక్రమంలో మంగపేట తహాశీల్దార్ బైరి వీరస్వామి, ఎంపీడిఓ క్రిష్ణ ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి తుల రవి తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో జలశక్తి అభియాన్ పనులను పెద్ద ఎత్తున చేపడతాం

**100 శాతం పనులను విజయవంతం చేస్తాం**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**





**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 5:**

నల్గొండ జిల్లాలో జలశక్తి అభియాన్ పనులు బాగుండడం పట్ల కేంద్ర జల శక్తి అభియాన్ జాయింట్ సెక్రటరీ వేద వీర్ ఆర్య సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో అమలు చేస్తున్న జలశక్తి అభియాన్ పనుల పరిశీలన నిమిత్తం మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర జల శక్తి అభియాన్ జాయింట్ సెక్రటరీ బృందం శాస్త్రవేత్త దివాకర్ మహంతాతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జలశక్తి అభియాన్ పథకం కింద నల్గొండ జిల్లాలో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా జల శక్తి అభియాన్‌పై డిఆర్డిఏ నాగిరెడ్డి వివరించగా, తాగునీటి అంశాలపై ఆర్డబ్ల్యూఎస్ ఈ.వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖపై జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన అంశాలపై జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీతలక్ష్మి వివరించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కేంద్ర బృందం పాల్గొంది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డిఆర్ఓఓ డి.రాజ్యలక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీర్ల కొట్టంను ప్రారంభించిన మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి పీర్ల కొట్టాని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి సొక్కుల లచ్చిరెడ్డి జ్ఞాపకార్థం రూ.8లక్షల వ్యయంతో పీర్ల కొట్టాన్ని నిర్మించి గ్రామానికి అందజేసినట్లు తెలిపారు. పీర్ల కొట్టాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సోక్కుల మోహన్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దేశ పాండే లక్ష్మి, మాజీ సభ్యులు దాసరి సద్గురు, మాదాపురం కృష్ణ, నాయకులు సర్వన్, పోషమల్లు, గురు శ్రీశైలం, బాలకృష్ణ, లతీఫ్, పెద్ద బాలయ్య, స్వామి, రాజు, బాలకృష్ణ, కృష్ణ, నరసింహ గౌడ్, బాల నరసింహ, చిన్న బాలయ్య, శ్రీను, వెంకటేశం, జహంగీర్, రాజు, పోషమల్లు, గురవయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చింతపల్లివాసికి డాక్టరేట్ ప్రధానం




**చింతపల్లి, 5జులై, ప్రభాతవార్త:** స్వదేశీభావజాలం, ఆయుర్వేద వైద్య ప్రాముఖ్యతను ప్రచారం చేసినందుకు గాను చింతపల్లి గ్రామవాసి జల్దా వెంకటేశ్వర్లుకు గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని హోసూర్‌కు చెందిన ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆయన చేసిన కృషిని గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందించింది. తమిళనాడు లోని హోసూర్‌లో జరిగిన డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖుల చేతులమీదుగా జల్దా వెంకటేశ్వర్లు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్, మెడల్, మెమొంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమి ఫౌండర్ వి.బాబు విజయన్, ఏఐటియుసి తమిళనాడు వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఏ మనోహరన్, రిటైర్డ్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, డాక్టర్ జ్ఞాన శేఖర్, డాక్టర్ శివప్ప, కెపి నితీష్, డాక్టర్ గుణవంత మంజు, డిఎస్ రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర్లు నేపథ్యం...1987లో చింతపల్లిలో జన్మించిన వెంకటేశ్వర్లు మొదట దేవరకొండ ఆర్టీసి డిపోలో, ప్రస్తుతం నల్లగొండ ఆర్టీసి డిపోలో ఏడిసిగా పనిచేస్తూ 2008 నుండి స్వర్గీయ రాజీవ్ దీక్షిత్‌తో కలిసి స్వదేశి ఉద్యమంలో పని చేస్తున్నారు. 2010 నవంబర్ 30న రాజీవ్ దీక్షిత్ చనిపోయారు. అప్పటినుండి స్వదేశి నిర్మాణ సమితి అనే సంస్థను స్థాపించి మహారాష్ట్రలోని సేవాగ్రాంలో గల రాజీవ్ దీక్షిత్‌తో స్వదేశీ ఉత్తమ సంస్థకు అనుబంధంగా పని చేస్తున్నారు. స్వదేశీభావజాలం, ఆయుర్వేద వైద్య ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూ వంశపారంపర్యంగా వచ్చిన ఆయుర్వేద వైద్యాన్ని కూడా కొనసాగిస్తున్నారు. తండ్రి విశ్వనాథం ఆయుర్వేద వైద్యులు. ఉద్యోగం చేస్తూనే వారసత్వంగా వచ్చిన ఆయుర్వేద వైద్యం చేస్తూ ప్రచారం కూడా చేయడం హర్షణీయం. జల్దా వెంకటేశ్వర్లుకు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల చింతపల్లి ప్రజలు, నల్లగొండ డిపో ఆర్టీసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్ కె.జెండగే



**రామన్నపేట, జూలై 5 ప్రభాతవార్త:** ఎలాంటి పెండింగ్ లేకుండా ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే మండల రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి ధరణి దరఖాస్తులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వాటిని పరిష్కరించాలన్నారు. వారి వెంట తహసీల్దారు లాల్‌బహదూర్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**పెన్‌పహాడ్, 5జులై, ప్రభాతవార్త:** ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు స్థానిక రైతు వేదికలో శుక్రవారం అవగాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉద్యానవన అధికారి కన్నా జగన్, వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్‌లో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలు నాటిన నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభం అవుతుందని, ఈ పంట సాగు చేస్తే రైతులకు ప్రభుత్వం డ్రిప్పుకి, ఎరువులకు, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందని తెలిపారు. బిందు సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, బిసి, సన్న, చిన్నకారు రైతులకు 90శాతం ఇతర కేటగిరీలకు 80శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. ఎరువులు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని, గత రెండు సంవత్సరాలలో సాగు చేసిన రైతులకు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్న రైతులకు సాగులో తీసుకోవల్సిన మెలకువలను వివరించారు. నీటి వసతిగల రైతులు ఈ పంట సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చని ఒక ఎకరానికి 57 మొక్కలను 9 మీటర్ల దూరంలో నాటుకోవాలని, ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందని తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతరపంటలుగా ప్రస్తుతం మారెనకట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయలు, మిర్చి, పత్తి, కందులు, పెసర్లు, వేరుశనగ తదితర పంటలను సాగు చేయాలని సూచించారు. అంతేకాకుండా పశుగ్రాసాలను కూడా పెంచి డైరీ ఫాం నడిపించుకోవచ్చని, గొర్రెలు, మేకలు, నాటుకోళ్లు పెంపకం చేయవచ్చని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యాయనవన వారికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫాం కంపెనీ సూర్యాపేట మేనేజర్ శశికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, మనోజ్‌కుమార్, గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, రైతులు తూముల ఇంద్రసేనారెడ్డి, తూముల నవీన్, మోహన్‌రెడ్డి, తోడి రంగారెడ్డి, గంగిరెడ్డి రవీందర్‌రెడ్డి, తమన్నబోయిన మాధవరావు, బత్తిని అంజయ్య, తూముల ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.






# రికార్డుల నమోదు తప్పనిసరి

డిఎల్‌పివో యాదగిరి



**నూతనకల్, 5జులై, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేయాలని డిఎల్పీవో యాదగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి మాట్లాడారు. జరుగుతున్న పనుల వివరాలను తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అనంతరం పల్లె ప్రకృతివనంలో మొక్కలను పరిశీలించి చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శశికళ, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, కారోబార్ లింగాల రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగాల మల్లేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి

ప్రత్యేక అధికారి శ్రీదేవి

**త్రిపురారం, 5జులై, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన అంశాలను శ్రద్ధగా విని వాటిని బోధనానంతరం పునశ్చరణ చేసుకుని సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని మండల ప్రత్యేక అధికారి వందనపు శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కంపసాగర్ ఆదర్శ పాఠశాల ఆవరణలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థినిలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు బోధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు చదువుకోవాలని, పాఠ్యపుస్తకాల ఆధారంగా ప్రశ్నలు తయారు చేసుకుని గైడ్లు ఉపయోగించకుండా జవాబులు రూపొందించుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థినిలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం వంటలను పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన వంటలను వారికి అందించాలని ఆదేశించారు. బాలికల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని త్వరలో పరిష్కరిస్తానని అన్నారు. ఆమె వెంట ఇంచార్జ్ ఎంపిడివో విజయకుమారి, ఎంఈవో ఎం.బాలాజి నాయక్, ఇన్చార్జి ఎంపివో కోడిరెక్క రాజేందర్, పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.



# మృతురాలి కుటుంబానికి బొత్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన గడీల చంద్రమ్మ మరణించడంతో వారి కుటుంబానికి బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, నాయకులు ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్, మల్లయ్య, బుద్ధి శ్రీశైలం, బాజిని దర్శనం, లింగంపల్లి వెంకటేష్, గడీల ఎల్లం, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి బదిలీ

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి కుషాయిగూడకు బదిలీ అయ్యారు. కుషాయిగూడ నుండి ఉపేందర్ రాజాపేట ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్షేత్ర స్థాయిలో పర్యటించి తగు న్యాయం చేస్తా : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త:** చౌటుప్పల్ పట్టణం నుంచి చిన్నకొండూరు రోడ్డును విస్తరణలో భాగంగా 66 ఫీట్ల వరకు భూ సేకరణ చేపడితే పాత ఊరు, ఆ రోడ్డులో గల వాణిజ్య సముదాయాలు పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోనున్నట్లు నివాస గృహాలు కలిగిన ప్రజలు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా బాధితుల గోడు విన్న తర్వాత ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో త్వరలో చిన్నకొండూరు రోడ్డులో పర్యటించి ఎవ్వరికి నష్టం జరుగకుండా రోడ్డు విస్తరణ చేపట్టేలా తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొగుదాల రమేష్‌గౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, డాకోజు లక్ష్మీనారాయణ, చింతల తిరుమల్‌రెడ్డి, గంగాపురం శ్రీనివాస్, దాడి సురేందర్‌రెడ్డి, బొబ్బిళ్ల శ్రీరాములు, ధనేష్‌కుమార్, మామిడి రాములు, యాట ప్రవీణ్, పాశం వెంకయ్య, ఎండి.రేష్మా, డాకోజు అజయ్‌కుమార్, పొందాల కిరణ్, రాజపేట అశోక్, మహేష్ తదితరులున్నారు.



# ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



### ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
### -మాజీ ప్రజాప్రతినిధుకలు అత్మీయ సన్మానం
### -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*

పదవీ విరమణ పొందినప్పటికీ ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని టిఅర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిపి, జడ్‌పిటిసి, జిల్లా పరిషత్ కో-అప్షన్‌మెంబర్, ఎంపిపి, ఎంపిటిసిలు, కో-అప్షన్ సభ్యుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో శుక్రవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఅర్‌ఎస్ హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది కోట్ల నిధులు వెచ్చించి అనేక అభివృద్ధిపనులు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ కాల్వల నిర్మాణంతో పాటు సాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పదవులు లేకున్నా అనునిత్యం ప్రజల మధ్య ఉండి వారి మన్ననలు పొందాలన్నారు. త్వరలోరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఅర్‌ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తుందనిఅశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ జిల్లా రైతుబంధుసమితిఅధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, అలగడపి ఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మాజీ మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవె ), మాజీ ఎఎంసి చైర్మన్లు చిట్టిబాబునాయక్, బైరం సంపత్, వైస్‌చైర్మన్లు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వీరకోటిరెడ్డి, బిఅర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, నాయకులు కృపాకర్‌రావు, చిర్ర మల్లయ్యయాదవ్, శ్రీనునాయక్, చిర్ర మల్లేష్‌యాదవ్, చొక్కారావు, టిఅర్‌ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌స్థాయి సౌకర్యాలు కల్పించాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ప్రాంతీయ అసుపత్రిలో రోగులకు మెరుగైన, నాణ్యమైన సేవలను కార్పొరేట్‌స్థాయి వైద్య సౌకర్యాలు కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. శుక్రవారం అకస్మికంగా ప్రాంతీయ అసుపత్రిని సందర్శించిన అయన డయాలసిస్‌హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్త డయాలసిస్ రోగులకు ప్రస్తుతం ఉన్న ఐదు మిషన్లతో పాటు, మరో ఐదు మిషన్లను మంజూరు చేయించినట్లు తెలిపారు. డయాలసిస్‌హాల్ పై అంతస్తులో ఉండడంతో కిడ్నీ బాధిత రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అందుబాటులో ఉన్న పది మిషన్లను గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా అసుపత్రిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి రోగులకు రుచికరమైన బోజనం అందించాలన్నారు. అనంతరం సాధారణ, గర్భిణీ స్త్రీల రోగుల అవార్డులను పరిశీలించారు. వారికి అందుతున్న సౌకర్యాలపై అరా తీశారు. రోగుల సహాయకుల విశ్రాంతి, పార్కింగ్ కొరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అయన వెంట సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరద్, డాక్టర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బిఎల్‌అర్‌బ్రదర్స్ లున్నారు.

## నల్లగొండ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్‌గా వెంకటేష్‌గౌడ్

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్‌గా మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన పోలగాని వెంకటేష్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ పార్టీ టిపిసిసి క్యాంపెయిన్ చైర్మన్ మధుయాష్కీగౌడ్ జారీ చేసిన నియామకపత్రాన్ని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)ల చేతులమీదుగా అందుకున్నారు.. ఈసందర్భంగాపోలగాని వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బిఅర్‌ఎస్ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజలకు వివరించిచైతన్య పరుస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తుందని, తన ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), నల్లగొండ ఎంపికుందూరు రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, సైల్కాబ్‌నాయక్, పట్టణ అద్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, పార్టీ సీనియర్, మండల, బ్లాక్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయం

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం తడకమళ్ల ప్రైమరీస్కూల్‌లోని 150 మంది విద్యార్థిని విద్యార్థులకు లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడ, చైతన్య జనసేవా సంఘం దివ్యాంగ అధ్వర్యంలో గుడిపాటి నవీన్ దాతృత్వంతో శుక్రవారం నోట్‌బుక్స్, బ్యాగ్స్, కంపాస్‌బాక్స్, పెన్నులు అందజేసినట్లు రాష్ట్ర నాయకులు, అలయకమిటి చైర్మన్ కోల సైదులుముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు చేయూతనందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సింగు రాంబాబు, ఏచూరి మురారి, ఏచూరి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు దోమలపల్లి నాగయ్య, శంకర్‌నాయక్, ధనుష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబానికి చేయూత

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*



త్రిపురారం మండలం అభంగాపురం గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణుధు దోమపల్లి ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా శుక్రవారం నాయియువసేన ఫౌండేషన్ అధ్వర్యంలో 50కిలో బియ్యం, నిత్యావసరుకులు అందజేసినట్లు ఎన్‌పిఎఫ్ గౌరవ సలహాదారులు నాగవెల్లి ఉపేందర్ తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మృతి చెందిన నాయి బ్రాహ్మణ కుటుంబాలకు అండగాపిల్లర్స్ ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగేష్, సత్య, రామ్‌చరణ్, వెంకట్, ప్రశాంత్, హరి, నర్సింహ, సందీప్, సంతోష్, సాయి, గిరి, యాదగిరి, నరేష్, సైదులు తదితరులు సాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ బాసరకు మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపిక

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం తుంగపాడ్ మోడల్‌స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటి బాసరకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దీన సుజాతతెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన డి.వెంకటేష్, డి.శ్రీం ాామ్ ,అర్.సాయి, జె.శ్రీజ, డి. మోప ఎంపికై . అనంతరం బాసర త్రిబుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల ఉప ాధ్యా యయులు విద్యార్థులను అభినందించారు.

## నేటి నుంచి అస్తి పన్ను వసూలుకై స్పెషల్ డ్రైవ్

*మిర్యాలగూడ, జూలై 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో అస్తిపన్ను వసూలు కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తెలిపారు. శుక్రవారం రెవిన్యూ సిబ్బంది, బిల్‌కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహించిన అనంతరం అయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇచ్చిన కొంతమంది మాత్రమే సద్వినియోగం చేసుకున్నారని, అస్తిపన్ను బకాయిలు, ప్రస్తుత అర్థిక సంవత్సరం కలిపి సుమారు రూ.24.21 కోట్లు కాగారూ.3.54కోట్ల వరకు వసూలు అయ్యాయని, డిమాండ్లో 14.63శాతం మాత్రమే వసూలు అయ్యాయన్నారు. పన్ను వసూలైతేనే అభివృద్ధి పనులకు నిధులువస్తాయని, ప్రజలు సహకరించి చెల్లించాలని, లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అఫీసర్ టి.కళ్యాణి, అర్‌ఐలు రవి, రాకేష్‌లున్నారు.

## హాజీ మజీద్‌కు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, సీనియర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అబ్దుల్ మజీద్ కుటుంబ సభ్యులతో సౌదీ అరేబియాలోని మక్కా ప్రాంతానికి వెళ్లి హజ్ యాత్ర పూర్తి చేసుకొని వచ్చిన హుజూర్‌నగర్ ఉస్మానియా మజీద్‌లో ఆయనకు పూలమాలలు, శాలువాలతో ముస్లిం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మహ్మద్ అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ అందరు సుఖ సంతోషాలతో ఉండాలని, తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని మ క్కాలో నెల రోజులపాటు ఉండి ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు.. ఉస్మానియా మజీద్ మత పెద్ద ముఫ్తీ మహ్మద్ గౌసుద్దీన్, షేక్ బాజీ ఉల్లా, షేక్ మన్సూ ర్ అలీ, నాయకులు ఎండి.అజీజ్‌పాషా, రహమతుల్లా, మహ్మద్ రషీద్, మహ్మద్ సిరాజ్, అబ్బాస్ అలీ, అబ్దుల్ రహీం, షేక్ రసూల్, షేక్ జానీపాషా, షేక్ సద్దాం, ఎండి. ఖయ్యూం, షేక్ హసన ్మియా, ఇర్ఫాన్, షేక్ జానీమియా పాలొ ్నారు.



# ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేయాలి

### ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేయాలి

### ఎంఈవో బాలాజి నాయక్

త్రిపురారం,5జూలై,(ప్రభాతవార్త):

తల్లిదండ్రుల తరువాత గురువులదే స్థానమని , ఆ విషయాన్ని గుర్తెరిగి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు సామాజిక బాధ్యతతో పని చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.బాలాజి నాయక్ అన్నారు.మండలంలోని పెద్దదేవులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఉద్యోగోన్నతి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు,వారి స్థానంలో వచ్చిన నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికే కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తి వెంకటేశ్వర్లు జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజంలో గురువులది పవిత్ర స్థానమని అది గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు



నైతిక విలువలు,సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించా లన్నారు.ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దదేవులపల్లి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమావత్ రవినాయక్, సంద్రాల వెంకయ్య యాదవ్, ఉపాధ్యాయులు డి.పంతులు,పి.శంకర్,సిహెచ్ మల్లయ్య,డి.కిషోర్‌నాయక్, కాశీ యాదవ్, సతీష్,లక్ష్మి కళ్యాణి,తదితరులు ఉన్నారు.

# బొగ్గు గనుల వేలం నిలిపివేయాలని ధర్నా

### -సింగరేణికి నేరుగా కేటాయించాలి

### -నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలి

### -సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:

బొగ్గు గనుల వేలం పాట ఆపాలని, నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా శుక్రవారం సీపీఎం, న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని, నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ



సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లాపెల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, దండా వెంకటరెడ్డి, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి, మిట్టగనుపుల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బదిలీ ఉపాధ్యాయులకు వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బందారపు దుర్గాప్రసాద్, జి.మంజుల, గాదె వెంకటేశ్వర్లు, మర్రి లత, పుట్ట సైదులు, పోరెడ్డి అచ్చిరెడ్డి, మహమ్మద్ నిజాం, గుమ్మడెల్లి వెంకన్న, మహమ్మద్ ఫరూక్‌లను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాల విడిచి వెళ్లినందుకు బాధగా ఉందని అయినా విధి నిర్వహణలో బదిలీలు తప్పనిసరి అని అంటూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ దబ్బెటి



శైలజ, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎం.సోమయ్య, పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ గుజ్జ సోమ నరసయ్య, ఉపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఈ.రాంప్రసాద్, తాదూరు అంజయ్య, ధర్మారం వెంకటయ్య, ఏ.వెంకటాచారి, కే.శ్రీనివాస్, బి.రామకృష్ణ, పీడీ రాంరెడ్డి, జి.రవి, ఆర్.వెంకటాచారి, జి.లింగయ్య, టి.ఉప్పలయ్య, మర్రి జయశ్రీ, స్వప్న, కవిత, శ్రావ్య, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి ప్రభాతవార్త:

నిరుద్యోగ సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా అక్రమ అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం యువ మోర్చా జిల్లా నాయకులు కార్యకర్తలతో కలిసి కలెక్టర్ ముట్టడికి వెళ్లడంతో పోలీసులు అరెస్టు చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించిన బీజేవైఎం కార్యకర్తలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకపైన ఇదేవిధంగా ప్రవర్తిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, శ్రీశైలం, యాట పెంటయ్య, కొండ



లక్ష్మీనారాయణ గౌడ్, సురకంటి సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బానోతు శత్రు నాయక్, జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, ఆకుల రమేష్, ఆకుల సైదులు, మేకల పాండు, వెంకన్న, రాజు, చలమయ్య, భాను,, వేణు, కృష్ణ, శ్రీను, శ్రీకాంత్, కిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




# మండల ప్రత్యేక అధికారిగా శ్రీదేవి

త్రిపురారం,5జూలై,(ప్రభాతవార్త):



త్రిపురారం మండల ప్రత్యేక అధికారిగా వందనపు శ్రీదేవి శు క్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ పదవి కాలం ఈ నెల 3న ముగి యడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికా రులను నియామకం చేపట్టడంతో అందులో భాగంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌గా(భూసేకరణ)గా విధులు నిర్వహిసునతన్న ఆమె మండల ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను ఇంచార్జి ఎంపిడివో విజయ కుమారి,తహసీల్దార్ గాజుల ప్రమీల,ఇంచార్జి ఎంపివో కోడిరెక్క రాజేందర్ ఎంఈవో ఎం.బాలాజి నాయక్‌లతోపాటు కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, సిబ్బంది అనీఫా,తదితరులు ఉన్నారు.

# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

లప్పు నాయక్ తండ నుండి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దీరావత్ శ్రీను నాయక్, ఉపాధ్యక్షుడు దీరావత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. వారికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ రపిపాలనకు ఆకర్షితులై అనేక మంది బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, గిరిజన మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని బెజగం అంజయ్య శకుంతల జ్ఞాపకార్థం వారి మూడవ కుమారుడు బెజగం కృష్ణమూర్తి కోడలు పద్మకుమారిలు నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికిపైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజగం కృష్ణమూర్తి, పద్మకుమారి దంపతులు, రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బెజగం రాజేశ్వర్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, మార్త జగదీశ్వర్, బుడమ్మ సత్యనారాయణ, పూసునూరి సాయి, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. పూర్తి అన్నదానం చేపట్టిన బెజగం కృష్ణమూర్తి పద్మజారాణిలకకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -పెన్షన్ పెంచుతూ తీర్మానం చేసి అమలు చేయాలి

*భువనగిరి రూర్లల్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం దివ్యాంగుల పెన్షన్ నాలుగు వేల నుండి ఆరు వేలకు, ఇతర పెన్షన్లు రెండు వేల నుండి నాలుగు వేలకు పెంచుతూ తీర్మానం చేసి, వెంటనే పెన్షన్లు ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యఉఉలు ధరణికోట నర్సింహ డిమాండ్ చేశారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. దివ్యాంగుల ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను రాష్ట్రంలో ఖచ్చితంగా అమలు చేయాలని, దివ్యాంగుల శాఖకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు అమలు



చేయాలని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు 5 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎస్‌కే.షబ్బీర్, అనంతుల ఎల్లారెడ్డి, ఎర్ర వీరన్న, బర్రె శంకర్, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, సింగారం రమేషన, ధనుంజయ, లాలయ్య, కరుణాకర్, ఇప్పల రమేష్, వెంకట రమణ, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ నిరసన

*రాజాపేట ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ రాజాపేట మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు రాణి ఆధ్వర్యంలో శుక్రవారం రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాక ముందు కాంగ్రెసన పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళలకు 2500 జనవరి నుండి చెల్లించాలని, పెళ్లయిన వారికి జనవరి నుండి రూ.లక్షతో పాటు తులం బంగారం చెల్లించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు స్కూటీ వెంటనే ఇవ్వాలని, పెన్షన్ కూడా జనవరి నుండి రూ.4వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మహిళా మోర్చా కార్యకర్తలు కాలే రమ్య, రేగొండ విజయలక్ష్మి, రంగ



రేణుక, పల్బుజు స్వప్న, దీప్తి, మౌనిక, తిరుమల, బండి సిద్ధులు, శేఖర్ రెడ్డి, కాజా పాల్గొన్నారు.

# రెండున్నర లక్షల ఉద్యోగుల భర్తీపై నోటిఫికేషన్ జారీ చేయాలి

### -బీఆర్ఎస్‌వీ యాదగిరిగుట్ట మండల ఉపాధ్యక్షుడు మోటే శేఖర్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



నిరుద్యోగుల సమస్యలపై వెంటనే స్పందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన వాటిని పరిష్కరించాలని బీఆర్ఎస్‌వీ ఉపాధ్యక్షుడు మోటె శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఎస్ఐల ఆధ్వర్యంలో మోటే శేఖర్‌ను అదుపులోకి తీసుకొని, యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కి అక్రమంగా తరలించి అరెస్టు చేసి, రాత్రి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. హైదరాబాద్‌లోని నిరుద్యోగుల మార్చ్ టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో పిలుపులో భాగంగా ముందస్తు అరెస్ట్ చేశారు.

## రఘునాధపురంలో ఆర్యవైశ్యుల అన్నదానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరవ్యవైశ్య సంఘం భవనం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో దాతల సహకారంతో పెద్దల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభినందించారు.



# బీర్ల ఐలయ్య మంత్రి పదవి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలోని మసీదు దగ్గర ముస్లిం యువకులు, పెద్దలు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలలో స్థానిక పట్టణ కాంగ్రెష్ అధ్యక్షులు ఎంఏ ఇజాజ్ శుక్రవారం ముస్లింలతో ప్రత్యేక పార్థనలో పాల్గొని మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. బీసీలు, మైనార్టీలు మాలో ఒకరైన బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావడంతో మా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంటుందని, అన్ని కులాల వారు బీర్ల ఐలయ్యతో ఉన్నారని, తమ తమ దేవుళ్ళతో ప్రార్థనలు నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండి.జైనుద్దీన్, సీనియర్ కాంగ్రెసన నాయకులు ఎండి.గౌస్, రఫీ, అబ్బాస్, యాకూబ్, ఆలేరు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత దంపతులకు సత్కారం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించిన దాతలు బెజగం కృష్ణమూర్తి పద్మ కుమారి దంపతులకు రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. బెజగం అంజయ్య శకుంతల జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించగా మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాత దంపతులకు సత్కారం చేశారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# అనాజిపురం ఎంపీటీసీకి ఘనంగా వీడ్కోలు సమావేశం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అనాజిపురం ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్ పదవీ విరమణ చేసిన సందర్భంగా వారికి అనాజిపురం మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, రెడ్డి నాయక్ తండ మాజీ సర్పంచ్ కున్సోత్ మంజీ నాయక్‌లు శుక్రవారం పూలమాల, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎదునూరు మల్లేశం మాట్లాడుతూ.. గతంలో సర్పంచిగా, ఇప్పుడు ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు కల్పనా శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుపోయి గ్రామ అభివృద్ధికి ఎనలేని సేవ చేసి ఉత్తమ జిల్లా అవార్డు అందుకోవడం గర్వించ దగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, పాల సంఘం చైర్మన్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని సత్కరించారు.

## విత్తన ఎరువుల దుకాణాల తనిఖీ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మండలంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి డి.పద్మావతి, మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత మండల కేంద్రంతో పాటు మండలంలోని చాడ, కాటపల్లి గ్రామాలలో శుక్రవారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా బిల్‌బుక్‌లను తనిఖీ చేశారు. రైతులకు సరిపోను ఎరువులు ఉన్నాయా లేదా అని డీలర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే చాడ గ్రామంలో జీలుగా, పత్తి వేసినటువంటి రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రాముఖ్యత తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్ భూమండ్ల బంగారి, రైతులు బాలస్వామి, రాజు, సురేష్, ఏఈఓ రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో ఎంపీటీసీని సత్కరించిన ఆర్యవైశ్య సంఘం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధ పురం ఎంపీటీసీ బుడిగే రేణుక, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ దంపతులను శుక్రవారం రఘునాధపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఘనంగా సత్కరించారు. పట్టణ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో నగేష్, నర్సింలు, శ్రీధర్, శ్రీను, రమేష్, నర్సింలు, వెంకట్ లింగం, రమేష్, ఈశ్వర్, ఆత్మలింగం తదితరులు పాల్గొన్నారు. రఘునాధపురం గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.



# నిర్మాణం పూర్తయిన అయ్యప్పస్వామి దేవాలయం

### విగ్రహ ప్రతిష్ఠకు సిద్ధం

నేరేడుచర్ల జూలై 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని శ్రీవిజయదుర్గ ఆలయం సమీపంలో సుమారు రూ. కోటితో నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ ం పూర్తయింది. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి ఈ ఆలయ నిర్మాణానికి 14 గుంటల స్థలం ఉచితంగా ఇవ్వడంతో దాతల సహకారంతో నిర్మాణం పూర్తి చేశారు. వేద పండితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, కిషోర్‌శర్మల ఆధ్వర్యంలో ఆగస్ట్ 17, 18, 19 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను నిర్వహించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఆగస్ట్ 17న శనివారం ఉదయం 9.35గం.ల నుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, గోపూజ, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, షోడశ స్తంభ పూజలు, సర్వతోభద్ర మండప, యోగిని, క్షేత్రపాలక, వాస్తు, నవగ్రహ మూలమంత్ర అనుష్టానములు, అగ్నిమధనం, సాయంత్రం4గం.ల నుండి మృత స్సంగ్రహణ అంకురార్పణ, మూలమంత్ర సహిత సంపుటిత రుద్రహోమం, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, 2వరోజు 18వ తేది ఆదివారం ఉదయం 9.05గం.ల నుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, గోపూజ, పంచాంగవ్యాది వాసములు,పంచామృత అబిషేకములు,



నవకలశస్థాపన, జలాభిషేకం. సాయంత్రం 5గం.లనుండి మూల మంత్ర అనుష్టానం, అరుణహోమం, మహా మంత్ర హోమం, ధాన్య, పుష్ప, ఫల, శయ్యాది వాసములు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదయోగం, 3వరోజు 19తేదీ సోమవారం ఉదయం 7.35 ని.లనుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, గోపూజ, బీజన్యాసం, దాతున్యాసం, పీఠపూజలు, యంత్ర ప్రతిష్టాపన, బింబప్రతిష్ఠ, కళాన్యాసం, కళాహోమం, ప్రధమపూజ, మహాపూర్ణాహుతి, మధ్యాహ్నం 12.30గం.ల నుండి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించాడానికి ఆలయ కమిటి ఏర్పాట్లు చేస్తున్నారు.

# మొహర్రం పండుగను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని పీర్లచావిడి బజారులో ఉన్న అషర్‌ఖానా (పీర్లకొట్టం) ఈనెల 7 నుండి 17 వరకు జరగనున్న పీర్ల పండుగను విజయవంతం చేయాలని ముజావర్ షేక్ సైదా అన్నారు. శుక్రవారం పీర్ల పండుగలో భాగంగా హుజూర్‌నగర్ గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాస కృష్ణగౌడ్‌కు పండుగ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణగౌడ్ మాట్లాడుతూ పీర్ల పండుగ మొదటిరోజు చందమామ పీర్ల ను గౌడ కులస్థులు పట్టుకొని పీర్ల గుండం చుట్టూ తిరుగుతూ దేవునికి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. కావున గౌడ కులస్థులు, గౌడ యువజన సంఘ నాయకులు, గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు షేక్ నాగుల్‌మీరా, షేక్ మొయిన్, గౌడ సంఘం నాయకులు బాలబోయిన



సత్యనారాయణగౌడ్, దొంతగాని వెంకటేష్‌గౌడ్, వల్లపుదాసు వెంకటే శ్వర్లు, చనగాని సైదులు, పరుశురాములు, శ్రీను, నర్సయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు

## పేద బాలిక జ్యోత్స్నకు ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పేద బాలిక జ్యోత్స్నకు 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు రూ.3వేల విలువ గల బియ్యం బస్తా ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాలిక జ్యోత్స్నను ఆయన ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా జ్యోత్స్న పుట్టినపుడే తల్లిని కోల్పోగా రెండు రోజుల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందటంతో ఆమె ఆలనా పాలనా చూసే పెద్ద దిక్కు లేకుండా పోయింది. పట్టణ ప్రముఖులు ఆమెకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. జ్యోత్స్నను ఓదార్చిన వారిలో అడ్వకేట్ ఉదారి యాదగిరి, సంధ్యారాణి దంపతులు, పజ్జూరి సోమయ్య, అంజమ్మ, చిరుమామిళ్ల పుల్లయ్యలు ఉన్నారు.



## ఆదరించారు అభివృద్ధి పరిచా

### మండల ప్రజలు రుణం తీర్చుకున్నా
### తాజా మాజీ జడ్పీటిసి మాలోతు
### బుజ్జిమోతీలాల్ నాయక్ రూ.150 కోట్లతో
### పాలకవీడు మండలంలో అభివృద్ధి పనులు
### మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు

నేరేడుచర్ల జూలై 5 ప్రభాతవార్త

జడ్పీటిసిగా గెలిపించి ఆదరించిన పాలకవీడు మండల ప్రజలకు అభివృద్ధిపరిచి రుణం తీర్చుకున్నానని తాజా మాజీ జడ్పీటిసి మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్ పేర్కొన్నారు. పాలకవీడు జడ్పీటిసిగా పదవీకాలం ముగించుకున్న జడ్పీటిసి బుజ్జి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన పదవీకాలం 5 ఏళ్లలో సుమారు రూ.150 కోట్లు జిల్లా మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా అభివృద్ధి నిధులు తీసుకు వచ్చి మండలంలో అనేక సమస్యలు పరిష్కరించానన్నారు. మంత్రి ఉత్తమ్ నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ప్రతిపక్షంలో ఉన్నపుడు, ఇపుడు మంత్రిగా పాలకవీడు మండల అభివృద్ధికి కోరిన ప్రతిసారీ వెంట వెంటనే గడిచిన ఐదేళ్లలో రూ.150 కోట్లు అభివృద్ధి నిధులు మంజూరుచేశారన్నారు. అలాగే జిల్లా పరిషత్ నుండి కూడా తగిన సహకారం అందిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో మండలంలోని గిరిజన తండాలతోపాటు అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, సిసి డ్రై న్లు, బిటి రోడ్లు, గ్రామ పంచాయితీ భవనాలు, తాజాగా నూతనంగా ఏర్పాటైన మండలంలో తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కా ర్యాలయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పోలీస్‌స్టేషన్లకు పక్కా భవనాల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయించానన్నారు. ఈ భవనాల ని ర్మాణాల కొరకు మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన చేశారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. మండల ప్రజలకు మౌలిక సమస్యలు లేకుం డా చేశాననే సంతృప్తి ఉందన్నారు. తన పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో సంపూర్ణ సహకారం అందించిన ఎంపిపి భూక్యా గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు



## హుజూర్ నగర్ వార్త

## వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు జూలై 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి సన్నిధిన శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మహాలక్ష్మీదేవి అమ్మవారి సన్నిధిన శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చ నలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భాను కిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

మేళ్లచెరువు జూలై 5 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఎంపిడివో అజ్గర్ అలీ మాట్లాడుతూ మండలంలో ని అన్ని గ్రామాలల్లో అంటువ్యాదులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామ పురవీధులను, మురికి కాలువలను పరిశుభ్ర ంగా ఉంచాలని, మురికి నీరును వెంట వెంటనే తొలగించాలని అన్నారు. త్రాగు నీరు సరఫరాలో పైపులు లీకేజీ లేకుండా చూడాలని, డెంగీ,మలేరియా, టైఫాయిడ్, సీజనల్ వ్యాధులు సోకకుండా దోమలను నివారించాలని, మంచినీటి ట్యాంకులను వారానికి ఒకసారి పరిశుభ్రపరచాలని అన్నారు. గ్రామ ప్రజలు తమ తమ ఇండ్లల్లో, పరిసరాలలో మురికి నీరు నిల్వ లేకుండా ఉండే విధంగా చూడాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనములు, ఎరువులు సరఫరా చేయాలి

మేళ్లచెరువు జూలై 5 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జరిగిన మండలస్థాయి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణదారుల సమావేశంలో మండల వ్యవసాయాదికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని అన్నారు. వెంటనే రైతులకు బిల్లులు ఇవ్వాలని కోరారు. ప్రతినిత్యం స్టాక్ బోర్డు, స్టాక్ రిజిష్టర్లు, వ్యవసాయ శాఖ నియమ నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉండాలన్నారు.

# సిపిఐ పార్టీకి పలువురు రాజీనామా

### నాయకత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణ

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు సిపిఐ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించి పత్రిక ప్రకటన విడుదలచేశారు. పట్టణానికి చెందిన 25 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి మండల, జిల్లా నాయకత్వం తమను పట్టించుకోవడం లేదని ఆపద సమయంలో పార్టీ అండగా లేకపోవడంతో పార్టీ నాయకత్వ విధానాలు నచ్చక రాజీనామా చేస్తున్నామని తెలిపారు. రాజీనామా చేసిన వారిలో చెనగాని సత్యనారాయణ, కళమ్మ, శ్రీను, వెంకటనర్సమ్మ, వీరబాబు, పెద్ద లింగయ్య, లక్ష్మి, సత్యనారాయణ, వెంకటేష్, నరేష్, దనమూర్తి, ప్రమీల, రామనర్సమ్మ, నాగయ్యలు ఉన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## - బీజేపీ వోబీసీ మోర్చ రాష్ట్రట కార్యవర్గ సభ్యులు మెండె అనిల్‌కుమార్

*తిరుమలగిరి సాగర్, జూలై 05, ప్రభాతవార్త:*

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ వోబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెండె అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై దృష్టిపెట్టకుండా సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. గతంలో నియంతృత్వంతో వ్యవహరించే ప్రతి ఒక్కరిని అక్రమ అరెస్టులు చేసి నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాన్ని గద్దెదింపారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిహారం చేసిన కేసీఆర్‌కి ఏ గతి పట్టిందో రేపు రేవంత్‌రెడ్డికి కూడా అదే గతి పడుతుందన్నారు. నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వేలాది మంది నిరుదో ్యగుల



సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు బీజేవైఎం నిర్వహిస్తున్నటువంటి ధర్నాను అడ్డుకునేందుకు దొంగదారిలో అక్రమంగా ముందస్తు అరెస్టుల పేరుతో బీజేపీ కార్యకర్తలను అడ్డుకున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాటం చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగుండ్ల బూత్ అధ్యక్షులు అంగోతు రామ్, అంగోతు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## చింతలకుంట తండ గ్రామపంచాయతీని తనిఖీ చేసిన పంచాయతీ అధికారి

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



మండలంలోని చింతలకుంట తండ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుధ్య పనులు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత వచ్చే సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచించారు. ఆయన వెంట ఎంపీఓకె మారయ్య, సీఐహెచ్ఓ బిచ్చు నాయక్, ఏఎన్ఎం రజిత, పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

*నాగారం 05 ప్రభాతవార్త*



బిజెవైఎం రాష్ట్ర కమిటీ కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునివ్వడంతో శుక్రవారం నాగారం మండల పరిధిలోని బిజెవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో బిజెవైఎం మండల అధ్యక్షులు పడమటింటి గిరిప్రసాద్, దారం మహేష్, కిరణ్, భార్గవ్, మహేష్, రమేష్, సతీష్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

## -మున్సిపల్ సాధారణ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. మున్సిపల్ కౌన్సిలర్స్ ఆప్షన్ సభ్యులు పట్టణ ప్రజలు ఆకాంక్ష మేరకు మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత వాసిగా మోత్కూర్‌ను అభివృద్ధి చేయడానికి వెనుకాడనని, అందుకు తాను శాసశక్తులకు ఇచ్చేస్తానని ఆయన తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, అందులో భాగంగా ప్రతి వార్డుకు రూ.40లక్షల వ్యయంతో డ్రైనేజీ త్రాగునీరు సిసి రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేయనున్నామని, రోడు వెడల్పులో భాగంగా డ్రైనేజీ వ్యవస్థను సంపూర్ణంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. పోతాయిగడ్డ నుంచి ఎస్బిఐ బ్యాంకు వరకు డ్రైనేజీ వ్యవస్థ నేర్పించి అండర్ గ్రౌండ్ ద్వారా వర్షపు నీటిని మోత్కూర్ చెరువులో కలపడానికి బాక్స్ కల్వర్టును నిర్మిస్తున్నామని అందులో భాగంగా శుక్రవారం స్టేట్ బ్యాంక్ వద్ద కోటి రూపాయలు వ్యయంతో శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. రోడ్డు వెడల్పుకు సహకరించిన గ్రామస్తులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. శాలిగౌరారం జానకిపురం వరకు రూ.25కోట్లతో రోడ్డును నిర్మించనున్నట్లు కోమటిరెడ్డి మంత్రి సహకారంతో మోత్కూర్ బ్రిడ్జిను డబల్ బ్రిడ్జిగా నిర్మించనున్నట్లు ప్రతిపాదన పంపినట్లు త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బోల్లపల్లి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ఈఈ సత్యనారాయణ, డిఈ మనోర, ఏఈ సురేష్, మున్సిపల్ కమిషనర్, శ్రీకాంత్, అవిశెట్టి అవిలిమల్లు, పైల సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌ను విడుదల చేయండి

## -ఎమ్మెల్యేకు వినతిపత్రం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ రాక ప్రైవేటు కళాశాల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రైవేట్ కళాశాల యాజమాన్యం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 2021 నుంచి 2014 వరకు గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ విడుదల చేయకపోవడంతో అధ్యాపకులు జీతాలు ఇవ్వలేక కళాశాల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేగోనీ సత్యం గౌడ్, కళాశాల విజయ్ కుమార్, సాయిరాం, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆది నరసింహ, డైరెక్టర్ పి.రాజు, అవిశెట్టి విక్రమ్, అధ్యాపకులు యాకయ్య, నవీను, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

*మద్దిరాల, జూలై 5 ప్రభాతవార్త:*



ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిల్లమల్ల యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మందుల సామేల్ మంత్రి కావాలని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బడుగు, బలహీన వర్గానికి చెందిన సామేల్‌కు మంత్రి పదవి కెటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోతు మంజుల మాన్సింగ్, మండల సేవాదల్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్, మద్దెల భిక్షపతి, పొన్నం శ్రీను, కోడి మల్లయ్య, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ విడ్కోలు సమావేశం

*నాగారం 05 ప్రభాతవార్త*



జూలై 3వ తేదిన మండల ప్రాదేశిక సభ్యుల పదవికాలం ముగిసిపోవడంతో శుక్రవారం మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఎంపిపి, ఎంపిటిసిలకు ఘనంగా విడ్కోలు పలికారు. ఈ సంద్భంగా తాజా మాజీ ఎంపిపి కూరం మణి వెంకన్న మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో మండల అభివృద్ధిలో నాతో పాటు భాగమై చేదోడు వాదోడుగా నిలిచిన ఎంపిటిసిలకు అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. మండల పరిధిలోని నాయకులు తనని ఒక సోదరులాగా భావించి పరిపాలన దక్షతను నేర్పించారని అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు జగదీష్‌రెడ్డి దయతో ఇంత ఉన్నతమైన స్థానాన్ని ఆదేశించానని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ ధారా శ్రీనివాస్, తాజా మాజీ వైస్ ఎంపిపి మణిమాల, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

## - డిఆర్‌డి ఏపీడీ రవీందర్

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని పెద్దపల్లి డిఆర్డిఏ పీడీ రవీందర్ అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలంలోని




ఎలిగేడు,సుల్తాన్‌పూర్,శివపల్లి,నర్సాపూర్ గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కల్ని నాటారు. సుల్తాన్‌పూర్ లో డిఆర్డిఏ పీడీ రవీందర్,పిఆర్‌ఈఈ గిరీష్ బాబులు మొక్కల్ని నాటారు. మహిళా శక్తి పథకం ద్వారా ఎలిగేడులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని స్కూల్ పిల్లల యూనిఫామ్‌ను పరిశీలించారు. మహిళలు ఆదాయం పెంచుకొని ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠజశాలల నిర్మాణ పనులను అప్పజెప్పిందని పనులు పూర్తి చేసి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.భాస్కరరావు,ఎంపీవో అనిల్‌రెడ్డి,పిఆర్ ఏఈ జగదీశ్వర్,ఏపిఎం సుధాకర్,ప్రధానోపాధ్యాయులు నరేంద్ర చారి,దేవేందర్రావు,మాజీ వెంకటేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు వివోఏలు పాల్గొన్నారు.

# ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

## - సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సూచించారు. పదవ



తరగతి పాసై, హెవీ గూడ్స్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర, ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితం వొల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల వయస్సు మధ్య ఉన్న వారు అర్హులని వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోపు ఆర్జీ 2 ఏరియాలోని ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తు అందజేయాలని, నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నేతలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై



చర్చించడం జరిగిందని సంఘ అధ్యక్షులు పెండెం మహేంధర్ తెలిపారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెండెం మహేందర్‌తోపాటు ఉపాధ్యాక్షులు మర్రుపెల్లి గంగరాజం,ప్రదాన కార్యదర్శి రాచమల్లు,శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మర్రిపెల్లి సాగర్,కోశాధికారి రాచర్ల శ్రీనివాస్,న్యాయ సలహామండలి సభ్యులు రాచర్ల విజయ్,కిష్టయ్య,కొదురుపాక నారాయణ భూపతి,అంజయ్య,మూడేపల్లి వెంకట్,బత్తుల మనోహర్,కుదురుపాక నారాయణ,ప్రెస్ ధరి,గుమ్ముల సత్యనారాయణ,పెండెం రవి,పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన నారవేని రాయలింగు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను



పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.అలాగే రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బట్టు లచ్చవ్వ అనార్యోగంతో ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.వెంట నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.అలాగే మండలం అంతర్గాం గ్రామానికి చెందిన వన్నెల నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల కాలంలో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# బీజేపీ నేత హఠాత్ మరణం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

కొత్తకొండ గ్రామంలో బీజేపీ నేత గుండెపోటుతో హఠాత్ మరణం చెందాడు. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోదల సంపత్ తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్ మరణం చెందడంతో గ్రామ ప్రజలందరూ దిగ్భ్రాంతి గురయ్యారు. మృతుడు గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర వహించి గ్రామంలో అన్ని కార్యక్రమాల్లో చురుకుగా ఉండడం అందరితో కలిసి మెలిసి ఉండడం బీజేపీ పార్టీకి మండల ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తించడం, బండి సంజయ్‌కి అత్యంత సన్నిహితుడుగా, బీజేపీ పార్టీ యువ నాయకుడిని కోల్పోయిందని జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పృధ్విరాజ్ గౌడ్, మండల బీజేపీ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సూచించారు. పదవ తరగతి పాసై, హెవీ గూడ్స్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర, ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితం వొల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల వయస్సు మధ్య ఉన్న వారు అర్హులని వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోపు ఆర్జీ 2 ఏరియాలోని ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తు అందజేయాలని, నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

# వన మహోత్సవ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని స్థానిక దాసరి పద్మ హనుమయ్య జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఓదెల మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి (డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్స్) పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... వన మహోత్సవం కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించాలని, నాటిన మొక్కలు అన్నింటిని కూడా సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి పనులను పరిశీలించి పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో తిరుపతి, ఎంపివో భాస్కర్, ఏపిఎం లతా మంగేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్, ప్రధానోపాధ్యాయులు ఎర్ర రమేష్, ఇంచార్జీ ఏపివో శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన్ విష్ణు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో అధ్యక్షులుగా యేసురత్నం

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:*

ఇబ్రహీంపట్నం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీలో ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డబ్బా గ్రామానికి చెందిన నేమూరి యేసురత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వర్షకొండ గ్రామానికి చెందిన బొబ్బిలి అక్షయ్, కార్యదర్శిగా సత్తక్కపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి మురళీ, క్యాషియర్‌గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బండారి రాఘవేంద్రలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులను మండలం ఫోటో గ్రాఫర్లు అభినందించారు.

# ఈ సీసీ మాకొద్దు

## - వేధింపులు భరించలేక పోతున్నాం

## - మహిళా సంఘాల సభ్యులు ఆరోపణ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు సిబ్బందిని నియమించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సిబ్బందిని నియమించి పర్యవేక్షణ చేయాలని నియమిస్తే ఎలిగేడు నర్సాపూర్,శివపల్లి గ్రామాల సీసీగా పనిచేస్తున్న ఆనంద్ మహిళా గ్రూప్ సభ్యులను వేధిస్తున్నాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో మీటింగ్‌ల పేరు మహిళా సంఘాల ఇళ్లలోకి భర్తలు లేని సమయంలో వెళ్లి వేధిస్తున్నాడని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే విచారణ చేసి సుల్తానాబాద్ మండలానికి ట్రాన్స్ఫర్ చేసిన తీరు మార్చుకోలేదని ఆరోపణలు వినబడుతున్నాయి. అధికారులను కాకపట్టి మళ్లీ ఎలిగేడు మండలానికి ట్రాన్స్ఫర్ చేయించుకొని మహిళా సంఘాలు రికార్డు రాయలేదని మీటింగ్‌లు పెట్టిన పెట్టలేదని వేధింపులకు గురి చేస్తున్నాడని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సాపూర్ లో ఓ గ్రూప్ సభ్యురాలు బ్యాంకులో కట్టమని 70,000 ఇస్తే కట్టలేదని వివాదంలో ఇరుక్కొని తెలివిగా తప్పించుకున్నాడనే వాదనలు కూడా ఉన్నాయి.ఆ మహిళా సంఘం సభ్యురాలను పై అధికారులకు కలవకుండా బెదిరించినట్లు అప్పట్లో గుసగుసలు వినబడ్డాయి.సీసీ ఆనంద్ వేధింపులు వల్ల కొన్ని గ్రూపులు క్లోజ్ చేసుకున్నట్లు మహిళా సంఘం గ్రూపులు ఆరోపించారు.మహిళా సంఘాలను వేధిస్తున్న సీసీ ఆనంద్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కోరుచున్నారు. ఈ విషయమై ఏపీఎంను వివరణ కోసం ప్రయత్నం చేయగా సెల్ అందుబాటులోకి రాలేదు.

# ఆయిల్ ఫాం పంటలపై రైతులకు అవగాహన

**ఎలిగేడు,ప్రభాతవార్త :** రైతులు ఆయిల్ ఫామ్ పంటలు వేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఉమాపతి అన్నారు. శుక్రవారం ఎలిగేడు మంలడం ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామంలో ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

**రామన్నపేట, జూలై 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే ఆదేశించారు.

మండలంలోని జనంపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం వారు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల రాజును సిబ్బ ందికి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకుని హాజరు పట్టికను పరిశీలించారు. హాస్టల్లో సబ్జెక్ట్ల బోధన గురించి, విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు. నులి పురుగుల నివారణకు అందించే అల్బెండజోల్ మాత్రలు వేసుకున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడుగగా వారు వేసుకున్నట్లు సమాధానం తెలిపారు. హాస్టల్లోని వంటగది, స్టోర్‌రూం, డార్మినాటరీ, వాష్‌రూంలను పరిశీలించి రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అలసత్వానికి తావివ్వకుండా హాస్టల్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని, మెనూ ప్రకారం నాణ్యత కలిగిన భోజనాన్ని విద్యార్థులకు అందివ్వాలని సూచించారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినులకు ఏ చిన్న అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రిన్స్‌పాల్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జెండగే విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారి వెంట మండల పంచాయితీ అధికారి బి.అంజిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు రమాదేవి, ఖదీర్ ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 5:**

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న పానగల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందులను, అటెండెన్స్ రిజిస్టర్‌ను, సౌకర్యాలను, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్, వార్డులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రి ముందు ఓపెన్ డ్రైనేజ్ వల్ల వర్షాకాలంలో నీరు చేరి ఆసుపత్రిలో ఇబ్బంది కలుగుతున్నదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే చర్యలు తీసుకొని నీరు చెరకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో చెత్తిచెదారం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీతో మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైద్య సేవలు ఎల్లా ఉన్నాయని, ఎన్నో నెల ప్రెగ్నెన్సీ అని అడిగారు. జాగ్రత్తగా మందులు వాడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని ఆమెకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారి రూపిక, కోఆర్డినేటర్ బిక్షం తదితరులు ఉన్నారు.





## నాగార్జునసాగర్‌ను సందర్శించిన శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం

**హాలియా, ప్రభాతవార్త. జూలై 5:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వం మీడియా అంశాలపై 15 రోజుల శిక్షణలో భాగంగా శ్రీలంక దేశానికి చెందిన 30 మంది మీడియా ప్రతినిధుల బృందం శుక్రవారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, సాగర్ ప్రాజెక్టు, నాగార్జునకొండలను సందర్శించారు. కేంద్ర, విదేశ వ్యవహారాల ఆధ్వర్యంలో శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం జూన్ 24 నుంచి జులై 7 వరకు హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం మన దేశానికి వచ్చారు. 15 రోజుల శిక్షణలో భాగంగా మీడియా బృందం హైదరాబాద్, వరంగల్, జహీరాబాద్ తదితర ప్రాంతాలను సందర్శించింది. శుక్రవారం నాగార్జునసాగర్ సందర్శన కొరకు రాగా సాగర్‌లోని విజయవిహార్ వద్ద శ్రీలంక పాత్రికేయ బృందానికి మిర్యాలగూడ ఆర్‌డీవో శ్రీనివాస్‌రావు, జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పూల బోకేతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా బుద్ధవనం, నాగార్జునకొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను ఆర్‌డీవో, ఏడీలు పాత్రికేయ బృందానికి వివరించారు. బుద్ధవనం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం, నాగార్జునకొండ, వాటి విశేషాలను, ప్రాముఖ్యతను పాత్రికేయులకు వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణ ప్రాజెక్టు వివరాలను తెలియజేయగా, పెద్దవూర డిప్యూటీ తహసీల్దార్ శరత్, ఆర్.ఐ. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు బృందం వెంట ఉన్నారు. కాగా శ్రీలంక ప్రధానమంత్రి సలహాదారులు సుబేశ్వర పి.సేనదీర నేతృత్వంలో శ్రీలంకలోని వివిధ ప్రావెన్స్‌లలో పౌరసంబంధాల శాఖలో పనిచేసే అధికారులు పాత్రికేయుల బృందం జిల్లాకు వచ్చారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయాల్ 15 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. కోర్స్ డైరెక్టర్‌గా డాక్టర్ ఆర్.మాధవి వ్యవహరించగా, ప్యామలీ డాక్టర్ కె.సురేష్‌కుమార్ శ్రీలంక బృందంతో ఉన్నారు.






## జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త:**

జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన దృష్ట్యా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌కు కేటాయించబడిన ముగ్గురు



విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు రికార్డ్ అసిస్టెంట్ పదోన్నతి ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్.శోభారాణి, డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ సూపర్డెంటు కే.రమేష్ రెడ్డి, సుధాకర్, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్

**ప్రభాతవార్త, సూర్యాపేట:**



శుక్రవారం జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన దృశ్య జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయ వెనుక ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలకు శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటి స్థానంలో పూల మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వివి అప్పారావు, డిప్యూటీ సీఈఓ శిరీష, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్లు మదన్మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, కార్యాలయ సిబ్బంది, కె.విజయకుమారి, శ్రీనివాస్, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

## బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ అరెస్ట్

### -విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ నిరసన

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిరుద్యోగుల జేఏసీ అఖిలపక్షాల ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునివ్వడంతో రాజాపేట మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సంతోషన గౌడ్‌ని శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి రాజాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుకు మద్దతుగా బీఆర్ఎస్ మండల పార్టీ సంఘీభావం తెలియజేసి అక్రమంగా అరెస్టు చేసిన మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ అరెస్టును ఖండిస్తూ పల్లె సంతోష్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అయినటువంటి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించాలని గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల సంఖ్య పెంచాలని, గ్రూప్ 1 మెయిన్స్‌లో 1:100 నిష్పత్తిని పాటించాలని, జీవో ఏనెంబర్ 46ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇదే విధంగా ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో విద్యార్థిలోకం తప్పకుండా బుద్ధి చెబుతుందని, ఉద్యమాలు తెరాస పార్టీకి కొత్తేమికాదని, తప్పకుండ నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సందుల భాస్కర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, సీనియర్ నాయకులు బిల్ల శ్రీనివాస్, నియోజకవర్గ యువ నాయకులు మోత్కుపల్లి నవీన్, రెడ్డబోయిన రాజు, మంత్రాల సుమన్, కోయ బాలరాజు, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమాడ్ల బాలకృష్ణ, తండా వెంకటేష్, మార్క శివగౌడ్, తండా వెంకటేష్ గౌడ్, నీల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



